జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 4 సంచిక 306 | హైదరాబాద్, ఆగష్టు 26 గురువారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

ప్రజాప్రతినిధుల కేసులపై..

# సుప్రీంకోర్టు ఆగ్రహం

## ఎంపీ, ఎమ్మెల్యేలపై కేసులు.. 10ఏళ్లయినా ఛార్జ్‌షీట్లు లేవెందుకు?



దిల్లీ, ఆగష్టు 25, ప్రజాపాలన ప్రతినిధి: ప్రజాప్రతినిధులపై నమోదైన కేసుల్లో దర్యాప్తు నత్తనడకన సాగుతుండటంపై సుప్రీంకోర్టు అహసనం వ్యక్తం చేసింది. చాలా కేసుల్లో కనీసం ఛార్జ్‌షీట్లు దాఖలు చేయకపోవడానికి గల కారణాలు చెప్పలేని దర్యాప్తు సంస్థల(ఈడీ, సీబీఐ) తీరుపై అసంతృప్తి ప్రకటించింది. మనీలాండరింగ్ వంటి కేసుల్లో ఛార్జ్‌షీట్లు లేకుండా కేవలం ఆస్తులు జప్తు చేస్తే ఏం ప్రయోజనమని ప్రశ్నించింది. ప్రజాప్రతినిధులపై ఉన్న కేసుల స్థితిగతులపై అమికస్ క్యూరీగా ఉన్న సీనియర్ న్యాయవాది విజయ్ హన్సారియా తాజాగా సుప్రీంకోర్టుకు నివేదిక సమర్పించారు. మనీలాండరింగ్ కేసుల్లో 51 మంది ఎంపీలు, 71 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నిందితులుగా ఉన్నట్లు నివేదికలో పేర్కొన్నారు. సీబీఐ ప్రత్యేక కోర్టుల్లో 151 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని నివేదిక తెలిపింది. 58 పెండింగ్ కేసుల్లో జీవిత ఖైదు పడే అవకాశముందని పేర్కొంది. 45 కేసుల్లో అభియోగాలు కూడా నమోదు కాలేదని వెల్లడించింది. ఈ నివేదికను పరిశీలించిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. రమణ నేతృత్వంలోని ధర్మాసనం దర్యాప్తు సంస్థల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసింది. "ఇది చాలా విచారకరం. నివేదిక అసంపూర్తిగా ఉంది. 10–15 ఏళ్ల కిందటి కేసుల్లోనూ కనీసం అభియోగాలు కూడా నమోదు చేయలేదు. ఛార్జ్‌షీటు దాఖలు చేయడానికి కారణాలు కూడా చెప్పలేదు. మేం దర్యాప్తు సంస్థలను నిలదీయడం లేదు. (మిగతా 2లో..)

రోజా ఇంట్లో అన్నం, జగన్‌తో కౌగిలింతలు..

# బిడ్డా ఖబడ్దార్.. మండిపడిన సీతక్క

- చంద్రబాబు సీఎం కాలేదని మారిపోం
- రాఖీ కడితే రాజకీయమా?
- కేటీఆర్‌ని సీఎం చేస్తే ప్రగతి భవన్ ముందు ప్రాణం తీసుకుంటానని కవిత చెప్పింది
- ఎమ్మెల్యే సీతక్క సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్, ఆగష్టు 25, ప్రజాపాలన ప్రతినిధి:కాంగ్రెస్ ఫైర్ బ్రాండ్ నేతగా ఎదిగిన ములుగు ఎమ్మెల్యే సీతక్క ముఖ్యమంత్రి కేసీఆర్, టీఆర్ఎస్ నేతలపై మరోమారు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఏపీ మాజీ సీఎం చంద్రబాబు నాయుడుకి బానిస రాఖీ కట్టిందంటూ చేసిన వ్యాఖ్యలపై ఆమె ఘాటుగా స్పందించారు. రాఖీ పండగను కూడా రాజకీయం చేస్తున్నారంటూ మండిపడ్డారు. తన రాజకీయ జీవితన్నా శంకించే విధంగా విమర్శలు చేస్తున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. తనకు రాజకీయ జీవితం ఇచ్చిన చంద్రబాబుకి 14, 15 ఏళ్ల నుంచి రాఖీ కడుతున్నానని ఆమె చెప్పారు. తానేమీ రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడయ్యాక రాఖీ కట్టలేదన్నారు. (మిగతా 2లో..)

# టీఎస్ ఎంసెట్‌లో ఇంజనీరింగ్ విద్యార్థుల హవా

## తెలంగాణ ఎంసెట్ 2021 ఫలితాలు విడుదల




హైదరాబాద్,ఆగష్టు 25, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ ఎంసెట్ ఫలితాలు వెల్లడయ్యాయి. జేఎన్‌టీయూహెచ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఫలితాలను విడుదల చేశారు. ఈనెల 4, 5, 6 తేదీల్లో ఇంజినీరింగ్.. 9, 10 తేదీల్లో వ్యవసాయ, ఫార్మా కోర్సుల ప్రవేశాల కోసం ఎంసెట్ నిర్వహించిన విషయం తెలిసిందే. ఫలితాల విడుదల సందర్భంగా మంత్రి సబిత మాట్లాడుతూ.. ఇంజినీరింగ్‌లో 82.08 శాతం మంది విద్యార్థుల ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఎంసెట్‌ను 9 విడతల్లో నిర్వహించామన్నారు. పరీక్షకు హాజరు శాతం పెరిగిందని వివరించారు. గతంతో పోల్చుకుంటే 28 వేల మంది విద్యార్థులు అదనంగా హాజరయ్యారని చెప్పారు. కరోనా సమయంలోనూ షెడ్యూల్ పూర్తి చేసిన అధికారులకు మంత్రి అభినందనలు తెలిపారు.

# సినీ స్టార్స్‌కు సమన్లు..

## డ్రగ్స్ కేసులో విచారణకు రావాలి ఈనెల 31 నుంచి సెప్టెంబర్ 22 వరకు సినీ స్టార్స్ విచారణ

హైదరాబాద్, ఆగష్టు 25, ప్రజాపాలన ప్రతినిధి: తెలుగు చలన చిత్ర పరిశ్రమలో కలకలం రేపిన సినీ తారల తారల డ్రగ్స్ కేసు మరోసారి తెరపైకి వచ్చింది. అంతా సమసిపోయిందేమోననుకుంటున్న తరుణంలో డ్రగ్స్ కేసులో రంగంలోకి దిగిన ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ సినీ స్టార్స్‌కు సమన్లు జారీ చేసింది. ఈనెల 31 నుంచి విచారణ ప్రారంభిస్తున్నట్లు ఈడీ స్పష్టం చేసింది. వచ్చే నెల అంటే సెప్టెంబర్ 22లోగా సినీ స్టార్స్‌ను విచారణ ముగించేలా ఈడీ సమన్లు జారీ చేసినట్లు సమాచారం. తెలుగు సినిమా స్టార్స్ చార్మి, రకుల్ ప్రీత్ సింగ్, రాణా దగ్గుబాటి, రవితేజ, పూరి జగన్నాథ్, నవదీప్, ముమైత్ ఖాన్, తరుణ్, నందు, శ్రీనివాస్ తదితరులకు ఈడీ సమన్లు జారీ చేసింది.



# తరగతి గదిని బట్టి సీటింగ్ ప్రణాళిక ఉండాలని మాత్రమే సూచించిన విద్యాశాఖ

- ఆన్‌లైన్ తరగతులు ఉండవని మంత్రి స్పష్టీకరణ
- తల్లిదండ్రుల అంగీకార పత్రమూ అక్కర్లేదని స్పష్టం
- సర్కారు నిర్ణయంపై భిన్నాభిప్రాయాలు



హైదరాబాద్, ఆగష్టు 25, ప్రజాపాలన ప్రతినిధి: ప్రత్యక్ష తరగతులు సెప్టెంబరు 1 నుంచి మొదలవుతున్న నేపథ్యంలో ఈసారి తరగతి గదుల్లో కనీసం ఆరు అడుగుల వ్యక్తిగత దూరం పాటించాలన్న నిబంధన లేదా? ఈ ప్రశ్నకు విద్యాశాఖ వర్గాలు అవుననే సమాధానమిస్తున్నాయి. విద్యాశాఖ జారీ చేసిన మార్గదర్శకాల్లోనూ దీనిపై స్పష్టత (మిగతా 2లో..)

# 'మా' ఎన్నికల తేదీ ఖరారు..

## ఇక మిగిలింది ప్రచారమే!




హైదరాబాద్, ఆగష్టు 25, ప్రజాపాలన ప్రతినిధి:తెలుగు సినీ పరిశ్రమ మాత్రమే కాదు, తెలుగు రాష్ట్రాల్లో ఉన్న సినీ అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్న మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్(మా)హౌఎన్నికల తేదీ ఖరారైంది.హౌ అక్టోబరు 10న ఎన్నికలు నిర్వహించనున్నట్లు 'మా' క్రమశిక్షణ సంఘం తెలిపింది. దీంతో ఇక అధ్యక్ష అభ్యర్థులు, వారి ప్యానెల్ సభ్యులు ప్రచారం ముమ్మరం చేయనున్నారు. మరి చివరి వరకూ ఎవరు పోటీలో ఉంటారు? ఎవరు విజయం సాధిస్తారు? అన్నదానిపై సర్వత్ర ఆసక్తి నెలకొంది. ప్రస్తుతం అధ్యక్ష బరిలోహౌప్రకాష్‌రాజ్,హౌమంచు విష్ణు,హౌసీవీఎల్ నరసింహారావు, జీవితా రాజశేఖర్ హేమలు ఉన్నారు. చివరి నిమిషంలో ఎవరైనా బరిలోకి దిగుతారా? లేక ఎవరినైనా ఏకగ్రీవం చేస్తారా? అన్నది ఉత్కంఠగా మారింది. మరోవైపు నటీనటుల సమస్యల పరిష్కారంతో పాటు, 'మా' నూతన భవనం (మిగతా 2లో..)

# బలవంతపు భూసేకరణ ఆపాలి: కోదండరాం



సంగారెడ్డి, ఆగష్టు 25, ప్రజాపాలన ప్రతినిధి:బలవంతపు భూసేకరణను ప్రభుత్వం వెంటనే ఆపాలని టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం డిమాండ్ చేశారు. సంగారెడ్డి జిల్లా న్యాల్‌కల్ మండలంలోని హుసెల్లి గ్రామానికి చెందిన మోహన్‌రెడ్డి రెండు రోజుల క్రితం ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. అయితే బుధవారం మోహన్‌రెడ్డి కుటుంబ సభ్యులను కోదండరాం పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ నిమ్జ్‌లో భూమి పోతుందని మోహన్‌రెడ్డి ఏడేళ్ల నుంచి మానసిక వేదనకు గురయ్యాడన్నారు. నిమ్జ్‌లో భూములను కోల్పోతున్న రైతులు ఎవరు కూడా ఆవేదన చెందొద్దన్నారు. భూమిని నమ్ముకుని జీవిస్తున్న రైతులను కూలీలుగా మార్చే ప్రయత్నమే తప్ప ఇంకొక్కటి కాదని కోదండరాం పేర్కొన్నారు.

Ph : 040-23233989
SNEHA MACS Ltd.
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED."
SNEHA MACS
SNEHA CLUB
E-mail : info.hyd@snehamacsltd.com
Visit us : www.snehamacsltd.com
బహుజన బ్యాంకు నిర్మాణం కోసం
రండి.. కదలి రండి...!
బహుజన ఆర్థికాభివృద్ధితోనే కులరహిత సమాజం ఏర్పడుతుంది. - డా॥ బి.ఆర్. అంబేడ్కర్
గత 12 సం॥లగా డిపాజిట్ హోల్డర్లకు అధిక వడ్డీని ఇస్తూ...
30 వేల కుటుంబాలకు ఆర్థిక పరమైన సేవలను అందిస్తూ..
విజయవంతంగా ప్రగతిని సాధిస్తున్నాం.
SNEHA MACS LTD. SINCE 12 YEARS SUCCESSFUL
SNEHA GROUP OF ORGANISATIONS SNEHA CLUB 20 YEARS CELEBRATIONS
బహుజనులకు విజ్ఞప్తి
మీరు స్నేహ మాక్స్‌లో సభ్యులుగా చేరండి.
డిపాజిట్స్ చేయండి అధిక వడ్డీని పొందండి.
తోటి పేద బహుజనులకు సహరించండి.
స్నేహ పెన్షన్ స్కీమ్‌లో చేరండి
సంవత్సరానికి 11% వడ్డీ చొప్పున
ఒక లక్ష డిపాజిట్ పై రూ. 11,000/- పొందండి.
నెలవారి వడ్డీ కూడా పొందే సౌకర్యం.
మీ డిపాజిట్ 7 సం.లో రెట్టింపు
బహుజన బ్యాంకు నిర్మాణంలో భాగస్వామ్యంకై
రండి... కదలిరండి...!
జై ఫూలే జై భీమ్ జై బహుజన జై భారత్
Sn. డా॥ కె. శివ భాగ్యారావు బహుజన IRS - vrs
ఫౌండర్ & ఛైర్మన్
సంప్రదించండి
హైదరాబాద్ 7660027682 7842106355
పొన్నూరు 998991763
విజయవాడ 9000621111
తిరుపతి 9440077239
విశాఖపట్నం 0891-2791205 7660027696

# దూకుడు పెంచిన కృష్ణాబోర్డు

హైదరాబాద్, ఆగష్టు 25, ప్రజాపాలన ప్రతినిధి:బోర్డుల పరిధిని ఖరారు చేస్తూ కేంద్రం గెజిట్? విడుదల చేసిన నేపథ్యంలో కృష్ణా బోర్డు దూకుడుగా వ్యవహరిస్తోంది. ఇప్పటికే త్రీమెన్, ఫుల్?బోర్డు మీటింగ్?లను ఏర్పాటు చేసింది. ఈ రెండు మీటింగ్??లకూ తెలంగాణ గైర్హాజరైంది. మరోవైపు కృష్ణా జలాల తరలింపులో తెలంగాణ ప్రధానంగా వ్యతిరేకిస్తున్న రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని సైతం ముగ్గురు సభ్యుల కమిటీ పరిశీలించింది. ఇదే నేపథ్యంలో ఈ నెల 27న కేఆర్ఎంబీ ఫుల్?బోర్డు సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ సమావేశంలో రెండు రాష్ట్రాల పరస్పర ఫిర్యాదులు, డిమాండ్లు, నిర్వహణ నిధులు, ఇలా 12 కీలక అంశాలతో రూపొందించిన ఎజెండా పత్రాన్ని కూడా రాష్ట్రానికి పంపించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక సమావేశం నిర్వహిస్తోంది. సీఎం కేసీఆర్ ?ఆధ్వర్యంలో ఈ సమీక్ష సమావేశానికి బుధవారం డేట్ ఫిక్స్ చేశారు. ఎజెండా అంశాలతో పాటుగా కేఆర్??ఎంబీకి సిబ్బందిని అప్పగించే అంశాలపై సీఎం సమీక్షించనున్నారు.కేంద్ర గెజిట్ ?తర్వాత తెలంగాణ ప్రభుత్వం బోర్డుల సమావేశానికి హాజరుకాలేదు. ఆ తర్వాత న్యాయ నిపుణులు, ఇరిగేషన్ ?ఇంజినీర్లతో చర్చించిన సీఎం.. పూర్తిస్థాయి సమీక్ష చేయలేదు. మరోవైపు గెజిట్?అమలుకు కేంద్రం అక్టోబర్ ?14 వరకు గడువు ఇచ్చింది. ఈలోగా అనుమతి లేని ప్రాజెక్టులకు అనుమతులు తీసుకోవాలని సూచించింది. కేంద్ర గెజిట్?లో కృష్ణా, గోదావరి నదులపై దాదాపుగా 24 ప్రాజెక్టులకు అనుమతులు లేవని వెల్లడించారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం చిక్కుల్లో పడినట్లైంది. ఇప్పటికిప్పుడు ఆ ప్రాజెక్టులు అనుమతులు రావాలంటే కష్టమే. అంతేకాకుండా వాటి అనుమతుల కోసం ఇప్పటి వరకు దరఖాస్తులు కూడా చేయలేదు. దీంతో ఈ నెలన్నర రోజుల్లో ప్రాజెక్టులపై ముందుకు వెళ్లడంపై ప్రభుత్వం ఎటూ తేల్చలేకపోతోంది. గెజిట్?పై న్యాయపరంగా స్టే తెచ్చుకోవడం కూడా సాధ్యం కాదనే పరిస్థితి ఉన్నట్లు ఆయా వర్గాలు సూచించాయి. ఈ పరిణామాల్లో కృష్ణా జల వివాదాలపై ఎలా ముందడగు వేయాలనే సీఎం భావిస్తున్నారు. సెప్టెంబర్ 1న జరిగే కేఆర్?ఎంబీ ఫుల్?బోర్డు మీటింగ్??కు హాజరు కావాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలోనే సీఎం కేసీఆర్? ఇరిగేషన్?పై ఉన్నత స్థాయి సమీక్షను నిర్వహిస్తున్నారు. బోర్డు సమావేశానికి రెండు రోజుల ముందే సమీక్షిస్తున్నారు. బోర్డు ఎజెండాలో సూచించినట్లుగా 50 శాతం నిష్పత్తిలో పంపిణీ చేయాలని కోరనున్నారు. కృష్ణా నదీ పరీవాహకంలో రెండు రాష్ట్రాలకు నీటి వాటాల పంపకం ఇప్పటివరకు 66:34 నిష్పత్తితో కొనసాగుతోంది. 2021-22 ఏడాది నుంచి 50 శాతం నిష్పత్తితో పంపిణీ చేయాలని తెలంగాణ పట్టుపడుతోంది. అదే విధంగా కేంద్ర జల్ శక్తి మంత్రిత్వశాఖ జారీ చేసిన కృష్ణా బోర్డు పరిధి నిర్ణయం, గెజిట్ నోటిఫికేషన్ అమలుపై కూడా సీఎం చర్చించనున్నారు. గెజిట్?ను అనుసరించి కొత్త ప్రాజెక్టులకు ఎలా అనుమతులు పొందాలి, అనుమతి లేని వాటిపై ఎలా ముందుకెళ్లాలనే అంశాలను ఇరిగేషన్ ?నిపుణులతో చర్చించనున్నారు.గడిచిన రెండు నెలల్లో తెలంగాణ రాష్ట్రం కృష్ణా ప్రాజెక్టుల నుంచి అనుమతి లేకుండా జల విద్యుత్ ఉత్పత్తి చేసిందని ఏపీ ప్రభుత్వం చేసిన ఫిర్యాదు, ప్రాజెక్టుల పరిధిలో వందశాతం జల విద్యుదుత్పత్తి చేయాలంటూ జెన్కోకు తెలంగాణ ఆదేశాలు జారీ చేయడంపై అభ్యంతరాలు, శ్రీశైలంలో 854 అడుగుల దిగువకు నీటిమట్టం పడిపోతే పోతిరెడ్డిపాడు ద్వారా నీటి తరలింపు సాధ్యం కాదని, సాగర్, పులిచింతల ప్రాజెక్టుల కింద ఆయకట్టుకు ఇబ్బందులు ఎదురవుతాయంటూ ఆంధ్రప్రదేశ్ లేవనెత్తిన అభ్యంతరాలు, తెలంగాణ రాష్ట్రం చిన్ననీటి పారుదల కింద చెక్ డ్యాంలు, చెరువుల నిర్మాణం, విస్తరణ చేపట్టిందంటూ ఏపీ చేసిన ఫిర్యాదు, ఆంధ్రప్రదేశ్ గోదావరి జలాలను కృష్ణా బేసిన్‌కు మళ్లిస్తున్న నేపథ్యంలో నిబంధనల మేరకు 45 టీఎంసీలను కృష్ణా జలాల్లో వాటాగా ఇవ్వాలనే తెలంగాణ విజ్ఞప్తితో పాటు పలు అంశాలపై చర్చించనున్నారు. వీటన్నింటిని కూడా కృష్ణా బోర్డు ఎజెండాలో పొందుపర్చింది.అక్టోబరు 14 నుంచి కృష్ణా జలాలను పూర్తిగా తమ అధీనంలోకి తీసుకోవాలనుకుంటున్న కృష్ణా బోర్డుకు ఏపీ సర్కారు 446మంది సిబ్బందిని అప్పగించింది. దీంతో వీరిని తమ పరిధిలోకి తీసుకుంటున్నామంటూ కేఆర్ఎంబీ ప్రకటించింది. వీరంతా అక్టోబరు 14 నుంచి కేఆర్ఎంబీ రోజువారీ ఇచ్చే ఆదేశాల మేరకు బాధ్యతలు నిర్వర్తించాల్సి ఉంటుందని, వీరికి జీతభత్యాలు మాత్రం రాష్ట్ర ప్రభుత్వమే ఇస్తుందని, నియంత్రణ కేఆర్ఎంబీ వద్ద ఉంటుందని వెల్లడించారు.సమావేశంలో బోర్డు పరిధిపై, యాజమాన్య నిర్వహణ అంశాలపై చర్చిస్తామని, ఈలోగా శాశ్వత ప్రాతిపదికన నియమితులైన ఉద్యోగుల వివరాలను తమకు అందించాలని బోర్డు సూచించింది. ఒక సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్, ఐదుగురు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, 17 మంది డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, 62 మంది అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు లేదా అసిస్టెంట్ ఇంజనీర్లు, 33 మంది సర్కిల్ స్కేల్ ఎస్టాబ్లిష్‌మెంట్ టెక్నీషియన్లు, 156 మంది సర్కిల్ స్కేల్ ఎస్టాబ్లిష్‌మెంట్ టెక్నీషియన్లు, 24 మంది ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులు, 148 మంది వర్క్‌చార్జ్‌డ్ ఉద్యోగులను కేఆర్ఎంబీకి కేటాయించారు.

## త్వరలో పెట్రో ధరల ఉపశమనం

### కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ కీలక వ్యాఖ్యలు



దిల్లీ,ఆగష్టు 25, ప్రజాపాలన ప్రతినిధి: పెట్రోలు, డీజిల్ ధరల విషయంలో దేశ ప్రజలు త్వరలో శుభవార్త వింటారని కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పురి ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న కొద్ది నెలల్లో వాటి ధరల భారం నుంచి ఉపశమనం లభించే అవకాశం ఉందన్నారు. అంతర్జాతీయంగా చమురు ధరలు నెమ్మదిగా దిగొస్తున్నాయని మంగళవారం దిల్లీలో విలేకరుల సమావేశం కేంద్ర పెట్రోలియం, సహజవాయువు శాఖ మంత్రి తెలిపారు. పెట్రో ధరల అంశాన్ని ప్రభుత్వం అత్యంత సున్నితమైనదిగా భావిస్తుందని స్పష్టం చేశారు. ఇంధనాలపై సుంకాల పెంపును మంత్రి సమర్థించుకున్నారు. లీటరు పెట్రోల్‌పై ప్రభుత్వం రూ.32 మేర ఎక్సైజ్ సుంకాన్ని విధిస్తుందని..తద్వారా సమకూరిన డబ్బును ఉచిత రేషన్, టీకా కార్యక్రమం, వివిధ సంక్షేమ పథకాల కోసం వినియోగిస్తుందని వెల్లడించారు. 2010 ఏప్రిల్‌లో నాటి సర్కారు లీటరు పెట్రోల్‌పై రూ.32 సుంకం విధించేదని, ఇప్పుడూ అంతే మొత్తాన్ని తమ ప్రభుత్వం విధిస్తుందని హర్దీప్ సింగ్ పేర్కొన్నారు.

## ఈటల ఆచితూచి అడుగులు



కరీంనగర్, ఆగష్టు 25, ప్రజాపాలన ప్రతినిధి:హుజూరాబాద్ ఉపఎన్నికలో మాజీ మంత్రి ఈటల రాజేందర్?అధికార టీఆర్ఎస్ వ్యూహాలని తట్టుకుని, మరొకసారి తన సొంత నియోజకవర్గంలో సత్తా చాటాలని చూస్తున్నారు. ఓ వైపు అధికార టీఆర్ఎస్ మొత్తం హుజూరాబాద్‌పై ఫోకస్ చేసి రాజకీయం చేస్తుంది. అటు కేసీఆర్, ఇటు హరీష్ రావులు హుజూరాబాద్ టార్గెట్‌గానే కొత్త కొత్త వ్యూహాలు పన్నుతున్నారు. ఎలాగైనా ఈటలని ఓడించాలని గట్టిగా ప్రయత్నిస్తున్నారు. అందుకే పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు వందల కోట్లు ఖర్చు పెడుతున్నారు.అసలు అన్నీ వైపులా నుంచి ఈటలకు చెక్ పెట్టాలని టీఆర్ఎస్ ప్రయత్నిస్తుంది. కానీ ఇటు వైపు ఈటల ఒక్కరే?టీఆర్ఎస్‌ని ధీటుగా ఎదురుకుంటూ ముందుకెళుతున్నారు. హుజూరాబాద్‌లో బీజేపీకి పెద్ద బలం లేకపోయినా, తన సొంత బలం, హుజూరాబాద్ ప్రజల మీద నమ్మకంతో ఈటల ఎన్నికల బరిలో దిగారు. ఇక అధికార పార్టీ రాజకీయంగా ఎన్ని ఎత్తుగడలు వేసి తనని దెబ్బకొట్టాలని చూసినా సరే, వాటికి ధీటుగా ఈటల నిలబడుతున్నారు. ఈటలని ఓడించడానికి ఎన్ని కార్యక్రమాలు చేసినా, అవన్నీ ఈటల రాజీనామా చేయడం వలనే హుజూరాబాద్‌కు ప్రజలకు వరాలు మాదిరిగా మారాయని చెప్పొచ్చు.అందుకే అక్కడ ప్రజలు టీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని వరాలు కురిపించిన, అదంతా ఈటల వల్లే అని నమ్ముతున్నారు. అయితే ఇక్కడ వరకు ఈటలకు పెద్ద ఇబ్బంది ఏమి లేదనే చెప్పొచ్చు. కానీ కేంద్రంలో బీజేపీపై వ్యతిరేకత పెరుగుతుంది. పలు అంశాల్లో బీజేపీని ప్రజలు వ్యతిరేకిస్తున్నారు.ఇప్పుడు ఆ వ్యతిరేకత హుజూరాబాద్‌లో వస్తే, ఈటలకు ఇబ్బంది అవుతుంది. కాకపోతే ఇప్పటికిప్పుడు కేంద్రంలో ఉండే రాజకీయాలు హుజూరాబాద్ ప్రజలు పెద్దగా పట్టించుకోవడమే లేదనే చెప్పొచ్చు. కాకపోతే కేంద్ర నాయకులు, రాష్ట్రంలో బడా నాయకులు హుజూరాబాద్ ప్రచారంలో దిగితే ప్లస్ అవ్వడం పక్కనబెడితే, ఈటలకు కాస్త మైనస్ అయ్యే అవకాశాలు లేకపోలేదని తెలుస్తోంది. అందుకే ఆ నెగిటివ్ రాకుండా చూసుకోవాలని ఈటల చూస్తున్నారు. బీజేపీ నేతలని ప్రచారంలో ఎక్కువ లేకుండా చూసుకోవాలని అనుకుంటున్నట్లు తెలుస్తోంది. లోకల్ నాయకులతోనే ముందుకెళ్లాలని ఈటల చూస్తున్నారు. మరి ఈటల ప్లాన్ ఏ మేర వర్కౌట్ అవుతుందో చూడాలి.

## రోజా ఇంట్లో అన్నం, జగన్‌తో కౌగిలింతలు..

# బిడ్డా ఖబడ్దార్.. మండిపడిన సీతక్క

(మొదటి పేజీ తరువాయి)

రాఖీని కూడా నిస్సిగ్గుగా రాజకీయాలకు వాడుకోవడం దారుణమని ఆమె మండిపడ్డారు. పార్టీ మారినందుకో.. ప్రాంతం వేరైనందుకో.. బాబు సీఎం కానందుకో రాఖీ కట్టకుండా ఉండాలనుకునే వ్యక్తిని కాదని సీతక్క స్పష్టం చేశారు. సమాజంలో కొందరు వ్యక్తులతో పరిచయాలు, అనుబంధాలు ఉంటాయన్నారు. ఈ ఏడాది తాను మూడు రోజులు రాఖీ పండుగ జరుపుకున్నానని.. సీఆర్పీఎఫ్ జవాన్లతో పాటు 500 మందికి రాఖీ కట్టానన్నారు. సెంటిమెంట్లను రెచ్చగొట్టి పిల్లల శవాల మీద పదవులు ఏరుకునే మీరు.. నన్ను బానిస అంటారా? అంటూ ఆగ్రహంతో ఊగిపోయారు. సమ్మక్క సారలమ్మ వారసులం మేము. నిజాం వ్యతిరేకంగా పోరాడిన కొమురం భీం వారసులం. దొరతనాన్ని తరిమికొట్టిన బిడ్డలమని.. బిడ్డా ఖబడ్దార్ అంటూ తీవ్ర హెచ్చరికలు చేశారు. బానిసత్వానికి బడితెపూజ చేశామని.. కోవర్టులను కోసిన చరిత్ర తమదని సీతక్క అన్నారు. ఆ రోజుల్లో నక్సలైట్‌గా ఉన్నా నిబద్ధతతో పనిచేశానని.. టీడీపీలో ఉన్నా.. కాంగ్రెస్‌లో ఉన్నా అంతే పనిచేస్తామని సీతక్క అన్నారు. తెలంగాణలో ఉన్న ఏపీ ప్రజల ఓట్ల కోసం అరికాలికి ముల్లు గుచ్చుకుంటే నోటితో తీస్తామని చెప్పిన కేసీఆర్ కల్లబొల్లి మాటలు వద్దన్నారు. నువ్వు, నీ మంత్రులు ఎక్కడ అధికారముంటే అక్కడ జై అంటారు. నీ అధికారం పోగానే నిన్ను కూడా భౌభౌ అంటారని గుర్తు పెట్టుకోవాలని సీతక్క అన్నారు.అలాగే ఏపీ సీఎం వైఎస్ జగన్, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే రోజాతో కేసీఆర్ సంబంధాలపై విమర్శలు చేశారు సీతక్క. నువ్వు తిరుపతిలో రోజమ్మ ఇంట్లో అన్నం తిని రావొచ్చు.. రాయలసీమ పోయి నీళ్లు ఇస్తామని చెప్పి రావొచ్చని అన్నారు. పోతిరెడ్డిపాడు నుంచి జగన్ నీళ్లు తీసుకుపోతుంటే కండ్లప్పగించి చూస్తూ ఉండి.. నీళ్లు తీసుకుపోతున్నాడంటూ ఇక్కడ సెంటిమెంట్ రెచ్చగొట్టొద్దని సీతక్క అన్నారు. సీఎం జగన్‌ను కౌగిలించుకుని.. వంగి వంగి దండాలు పెట్టి ఇప్పుడు గొడవపడుతున్నట్లు మోసం చేస్తున్నారని సీతక్క ఘాటుగా విమర్శించారు. అంతటితో ఆగని సీతక్క మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవితను టార్గెట్ చేశారు. మంత్రి కేటీఆర్, కవిత మధ్య పంచాయితీ నడుస్తోందంటూ సీతక్క సంచలన వ్యాఖ్యలు చేశారు. అందుకే ఆమె రాఖీ కట్టేందుకు కూడా రాలేదని అన్నారు. కేటీఆర్‌ని సీఎం చేస్తే ప్రగతి భవన్ ముందు ప్రాణం తీసుకుంటానని కవిత చెప్పిందని.. తనపై విమర్శలు చేయడం దారుణమని షాకింగ్ కామెంట్స్ చేశారు. తాము తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ కోసం పనిచేస్తున్నామన్నారు.

## తరగతి గదిని బట్టి సీటింగ్ ప్రణాళిక ఉండాలని మాత్రమే సూచించిన విద్యాశాఖ

(మొదటి పేజీ తరువాయి)

లేకపోవడం గమనార్హం. తరగతి గది పరిమాణాన్ని బట్టి భౌతిక దూరం పాటించేలా ప్రధానోపాధ్యాయులు సీటింగ్ ప్రణాళిక రూపొందించాలని మాత్రమే పేర్కొన్నారు. విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మంగళవారం ఉదయం కలెక్టర్లు, విద్య, పంచాయతీరాజ్‌శాఖ అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ డీఈవో 'తమ జిల్లాలోని కొన్ని పాఠశాలల్లో 1200-1400 మంది విద్యార్థులుంటారని, చిన్న గదులుంటాయని, భౌతికదూరం పాటించడం కష్టమవుతుందని' మంత్రుల దృష్టికి తెచ్చారు. షిఫ్టు విధానంలో నిర్వహణకు అనుమతి కోరారు. మంత్రి మాట్లాడుతూ, 'దూరం ఆరడుగులా, రెండడుగులా అనేది మేం చెప్పలేం. సాధ్యమైనంత దూరం ఉండేలా చూసుకోండి. మాస్కులు ధరించేలా చూడండి' అని సమాధానమిచ్చినట్టు తెలిసింది. షిఫ్టు విధానం వద్దని స్పష్టంచేసినట్లు సమాచారం. గతంలో తరగతి గదిలో 50% మందే ఉండాలని మార్గదర్శకాలు ఇవ్వగా..ఈసారి ఆవిషయాన్నీ ప్రస్తావించలేదు. తల్లిదండ్రుల అంగీకార పత్రం ఉండాలా వద్దా అనేదీ స్పష్టంచేయలేదు. ఈ నిర్ణయాలపై విద్యాశాఖ వర్గాల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పిల్లలు పక్కపక్కన కూర్చుని జాగ్రత్తగా ఉంటారా? అని ఓ విద్యాశాఖ అధికారి అనుమానం వ్యక్తం చేయగా.. విడతల వారీగా తరగతులను ప్రారంభిస్తే బాగుండేదని ఓ డీఈవోఅభిప్రాయపడ్డారు.

విద్యాశాఖ మార్గదర్శకాల విడుదల

రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం నేపథ్యంలో సెప్టెంబరు ఒకటో తేదీ నుంచి ప్రత్యక్ష తరగతులు మొదలవుతాయని విద్యాశాఖ కార్యదర్శి సుల్తానియా ఉత్తర్వులిచ్చారు. అందుకు అనుగుణంగా పాఠశాల విద్యాశాఖ సంచాలకురాలు శ్రీదేవసేన మార్గదర్శకాలను విడుదల చేశారు. కొవిడ్ రక్షణ చర్యల్లో భాగంగా వసతిగృహాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. మధ్యాహ్న భోజనం సమయంలో పిల్లలు గుంపులుగా చేరకుండా వేర్వేరు సమయాలు ఉండేలా చూడాలన్నారు.

ఆన్‌లైన్ తరగతులు ఉండవు: మంత్రి సబిత

'ఇక ఆన్‌లైన్ తరగతులు ఉండవు. ఆఫ్‌లైన్(ప్రత్యక్ష) తరగతులు మాత్రమే ఉంటాయి' అని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి స్పష్టంచేశారు. మంగళవారం కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. ఆన్‌లైన్ తరగతులు వద్దని తల్లిదండ్రులే చెబుతున్నారని, అందుకే ఈసారి ప్రత్యక్ష తరగతులనే ప్రారంభిస్తామన్నారు. ఇది కేవలం ప్రభుత్వ పాఠశాలలకేనా? లేక ప్రైవేటు పాఠశాలలకు కూడా వర్తిస్తుందా? అన్నది స్పష్టం చేయలేదు.

టీవీ పాఠాలు కొనసాగిస్తారా? అని సోమవారం 'ఈనాడు' పాఠశాల విద్యాశాఖ ఉన్నతాధికారి అడగగా, 'గత ఫిబ్రవరిలో ప్రత్యక్ష తరగతులు నడిపినప్పుడు కూడా టీవీ పాఠాలు ఉన్నాయని, ఈసారి కూడా ఉంటాయని' సమాధానమిచ్చారు. మంగళవారం మంత్రి మాత్రం ఆన్‌లైన్ బోధన ఉండదని కుండబద్దలు కొట్టడం గమనార్హం. మార్గదర్శకాల్లో కూడా ఆఫ్‌లైన్ తరగతుల గురించి ప్రస్తావించిన విద్యాశాఖ ఆన్‌లైన్ పాఠాలు ఉండవనే విషయాన్ని ప్రస్తావించకపోవడం గమనార్హం. దీన్నిబట్టి టీవీ పాఠాలు ఉంటాయా? ఉండవా? అనే విషయంపైనా స్పష్టత కొరవడింది.

## సుప్రీంకోర్టు ఆగ్రహం

(మొదటి పేజీ తరువాయి)

కేవలం 8 కేసుల్లో మాత్రమే కోర్టుల నుంచి స్టే ఉత్తర్వులు ఉన్నాయని అన్నారు. పెండింగ్‌లో ఉన్న కేసులను అలాగే వదిలేయడం సరికాదని, కనీసం ఛార్జ్‌షీట్లయినా దాఖలు చేయాలని న్యాయస్థానం ఆదేశించింది. ఇదిలా ఉండగా.. కేసుల విచారణలో మానవ వనరుల కొరత కూడా ప్రధాన సమస్యగా మారిందని సీజేఐ ఎన్.వి. రమణ అభిప్రాయపడ్డారు. జడ్జిల సంఖ్య, మౌలిక సదుపాయాలు సమస్యగా మారుతున్నాయని అన్నారు. దీన్ని పరిష్కరించేందుకు ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసే దిశగా ఆలోచన చేస్తామని తెలిపారు

## 'మా' ఎన్నికల తేదీ ఖరారు..

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాన అజెండాగా ఈసారి ఎన్నికలు జరగనున్నాయి. ఇటీవల ఆన్‌లైన్ వేదికగా 'మా' సర్వసభ్య సమావేశం జరిగిన సంగతి తెలిసిందే. మా కార్యవర్గ ఎన్నికల నిర్వహణ అంశంపైహా ఈ సందర్భంగా ప్రధానంగా చర్చ జరిగింది. క్రమశిక్షణ కమిటీ ఎలా చెబితే అలా చేస్తామని ప్రస్తుత 'మా' అధ్యక్షుడు నరేష్ కూడా తన అభిప్రాయాన్ని ప్రకటించారు. 'మా' నిబంధనల ప్రకారం 21 రోజుల్లో ఎన్నికలు నిర్వహించాలని సినీ నటుడు, 'మా' అధ్యక్ష అభ్యర్థి ప్రకాష్‌రాజ్ సూచించారు. అంటే సెప్టెంబరు 12వ తేదీన నిర్వహించాల్సి ఉంటుంది. అయితే, ప్రస్తుత కరోనా పరిస్థితుల నేపథ్యంలో ఎన్నికలు నిర్వహించడానికి సన్నద్ధత అవసరమని అందుకు సమయం కావాలని క్రమశిక్షణ కమిటీ అభిప్రాయపడింది. సెప్టెంబరు రెండో వారం నుంచి అక్టోబరు రెండో వారం మధ్యలో ఏ తేదీ అనువుగా ఉంటే అప్పుడు నిర్వహిస్తామని తెలిపింది. ఇందులో భాగంగా అక్టోబరు 10వ తేదీన ఎన్నికలు నిర్వహించాలని 'మా' క్రమశిక్షణ కమిటీ నిర్ణయానికి వచ్చింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలను ప్రస్తుత 'మా' అధ్యక్షుడుహో నరేష్‌వెల్లడించ నున్నారు.

### ప్రజాప్రతినిధుల కేసులపై..

## సుప్రీంకోర్టు ఆగ్రహం

(మొదటి పేజీ తరువాయి)

న్యాయమూర్తుల లాగా వారికీ అధిక భారం ఉంది. కాబట్టే సంయమనం పాటిస్తున్నాం. మనీలాండరింగ్ కేసుల్లో చాలా వాటిల్లో ఈడీ కేవలం ఆస్తులు జప్తు చేయడం మినహా ఎలాంటి దర్యాప్తు చేపట్టలేదు. ఛార్జ్‌షీట్లు లేకుండా ఆస్తులు స్వాధీనం చేసుకుంటే ఎలాంటి ప్రయోజనం ఉండదు" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది.దీనికి సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా బదులిస్తూ.. చాలా కేసుల్లో దర్యాప్తులపై హైకోర్టులు స్టే విధించాయని, అందుకే ఆలస్యమవుతున్నాయని అన్నారు. అయితే ఎస్‌జీ సమాధానం పట్ల సీజేఐ అసహనం వ్యక్తం చేశారు. కేవలం 8 కేసుల్లో మాత్రమే కోర్టుల నుంచి స్టే ఉత్తర్వులు ఉన్నాయని అన్నారు. పెండింగ్‌లో ఉన్న కేసులను అలాగే వదిలేయడం సరికాదని, కనీసం ఛార్జ్‌షీట్లయినా దాఖలు చేయాలని న్యాయస్థానం ఆదేశించింది. ఇదిలా ఉండగా.. కేసుల విచారణలో మానవ వనరుల కొరత కూడా ప్రధాన సమస్యగా మారిందని సీజేఐ ఎన్.వి. రమణ అభిప్రాయపడ్డారు. జడ్జిల సంఖ్య, మౌలిక సదుపాయాలు సమస్యగా మారుతున్నాయని అన్నారు. దీన్ని పరిష్కరించేందుకు ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసే దిశగా ఆలోచన చేస్తామని తెలిపారు.

## చిత్తూరు జిల్లా జైలులో రిమాండ్ ఖైదీ మృతి

చిత్తూరు,ఆగష్టు 25, ప్రజాపాలన ప్రతినిధి: జిల్లా జైలులో రిమాండ్ ఖైదీ జయప్ప మృతి చెందారు. బుధవారం రాత్రి చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయన మరణించారు. అటవీ శాఖలో డ్రైవర్‌గా పని చేసిన జయప్ప ఎర్రచందనం స్మగ్లింగ్ చేస్తున్నారనే ఆరోపణలపై కేవీపల్లె పోలీసులు అరెస్టు చేశారు. ఈ నెల 13 నుంచి చిత్తూరు జిల్లా జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. మృతి విషయం బయటకు పొక్కకుండా జైలు సిబ్బంది జాగ్రత్త వహించారు. అయితే జైలు సిబ్బంది తీరుపై మృతుడు జయప్ప అనుమానం వ్యక్తం చేస్తున్నారు.


# కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటుకు టెంపరేట్ టెక్నాలజీస్ సంస్థ తోడ్పాటు: జిల్లా కలెక్టర్ పౌసుమి బసు

వికారాబాద్ బ్యూరో 25 ఆగస్ట్ ప్రజాపాలన : మోమిన్ పేట అనంతగిరి రైతు ఉత్పత్తిదారుల కంపెనీకు అవసరమైన కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటుకు "టెంపరేట్ టెక్నాలజీస్ కోల్డ్ స్టోరేజ్ సొల్యూషన్ సంస్థ " తోడ్పాటు అందిస్తుందని జిల్లా కలెక్టర్ పౌసుమి బసు అన్నారు. కంపెనీ ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ పౌసుమి బసు బుధవారం అనంతగిరి ఎఫ్ పిసిలో సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశంలో కంపెనీ డైరెక్టర్ లు సభ్యులు పాల్గొన్నారు. కంపెనీ ప్రతినిధులతో కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు, నిర్వహణపై పవర్ ప్రెజంటేషన్ ఇప్పించి సభ్యులకు అవగాహన కల్పించారు. ఇట్టి కోల్డ్ స్టోరేజ్ కొసం 200 స్క్వేర్ ఫీట్ల స్థలం అవసరమని, దీని ఏర్పాటుకు రూ. 4.5 లక్షలు ఖర్చు అవుతుందని తెలియజేసినారు. కోల్డ్ స్టోరేజ్ లో మూడు నుండి నాలుగు రోజుల పాటు పండించిన కూరగాయలు, పండ్లను ఎలాంటి నష్టం లేకుండా ఉంచుకొని అమ్ముకోవచన్నారు. స్టోరేజ్ కు (08) గంటల విద్యుత్ మిగతా సమయంలో బాటరీతో నడుస్తుందని, విద్యుత్ ఖర్చు కూడా చాలా తక్కువగా ఉంటుందని తెలియజేసినారు. కోల్డ్ స్టోరేజ్ వల్ల కంపెనీ రైతుల నుండి కొనుగోలు చేసిన ఉత్పత్తులు పడవకుండా మరియు మార్కెట్ డిమాండ్ కు అనుగుణంగా స్టోర్ చేసుకొని అమ్ముకోవడం కుదురుతుందన్నారు. రైతు ఉత్పత్తిదారుల కంపెనీ పరిసరంలో ఖాళీ స్థలంలో ఏర్పాటు చేసేందుకు కలెక్టర్ స్థలాన్ని కేటాయించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ డిఓ కృష్ణన్, జిల్లా హార్టికల్చర్ అధికారి చక్రపాణి, ఎంపీడీఓ శైలజ రెడ్డి, డీపీఎం శ్రీనివాస్, మండల హార్టికల్చర్ అధికారి అబ్దుల్ తో పాటు కోల్డ్ స్టోరేజ్ ప్రతినిధులు పాల్గొన్నారు.



:పాఠశాలల సందర్శన:-

అనంతరం జిల్లా కలెక్టర్ మోమిన్ పేట మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను, ప్రాథమిక పాఠశాల, ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసి, ఈనెల 30 వరకు అన్ని విద్యా సంస్థలలో పారిశుధ్యం, విద్యుత్, నీటి సదుపాయాలతో పాటు పిచ్చి మొక్కలు తొలగించడం, వంట గదులు, మరుగుదొడ్ల శుభ్రపరిచి, శానిటైజ్ చేసి సెప్టెంబర్ 1వ తేదీ నుండి విద్యా సంస్థలన్నీ ప్రారంభించేందుకు సిద్ధం చేయాలని కలెక్టర్ మండల స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీఓ, ఎం ఇ ఓ లను ఆదేశించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో క్లాస్ రూమ్స్, వంట గది, మరుగుదొడ్లు,పరిసరాలను పరిశీలించారు. వాటర్ ట్యాంకు లను బ్లీచింగ్ చేసి పరిశుభ్రం చేయాలని, తలుపులు, కిటికీలు, గేట్ అమర్చాలన్నారు. వాటర్ లీకేజీ పనులు చేపట్టి అవసరం మేరకు ట్యాప్ లను అమర్చాలన్నారు. చేపట్టిన పనులు ఎప్పటికప్పుడు ఫోటోలు తీసి తనకు అప్లోడ్ చేయాలని ఆదేశించారు. గ్రామ కార్యదర్శి, సర్పంచ్, ఇతర సిబ్బంది అందుబాటులో లేకపోవాడం పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రతి ఒక్కరు పరస్పర సహకారంతో పనులు పూర్తి చేసి మన విద్యార్థులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండ చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ బాబు మొజెస్, ఎంపీడీఓ శైలజ రెడ్డి, ఎంఇఓ గోపాల్, విద్యుత్ శాఖ ఏఇ సుధాకర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## నేతలకు వణకు పుట్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్స్

హైదరాబాద్, ఆగష్టు 25, ప్రజాపాలన ప్రతినిధి:హుజురాబాద్‌లో రాజకీయ నేతలను ఉప ఎన్నికలతో పాటు ఫోన్ ట్యాపింగ్ భయపెడుతోంది. ఫోన్ కాల్ వస్తే చాలు ఉలిక్కిపడుతున్నారట. ఫోన్ రింగ్ వినిపిస్తే.. గుండెల్లో దడ పెరుగుతోందట. ఎటు నుండి ఏ ముప్పు వస్తుందోనన్న టెన్షన్‌తో నేతలు భయపడిపోతున్నారు.చేతిలో ఫోన్ ఉంది కదా అని ఎడా పెడా మాట్లాడేస్తే.. ఆ కాల్ రికార్డింగ్‌లు బయటకొచ్చి ఇటీవల పలువురు నేతలను చిక్కుల్లో పడేసిన సందర్భాలు ఉన్నాయి. క్షణాల్లో వైరలవడంతో వారి పదవులకే ఎసరు పెడుతున్నాయి. దీంతో ఫోన్ మాట్లాడలంటేనే భయపడతున్నారు. త్వరలో ఉపఎన్నికలు జరగనున్న హుజురాబాద్‌లో ఈ ఫోన్ ట్యాపింగ్ ఫోబియా నిద్ర లేకుండా చేస్తోందట. అత్యవసరమైతే తప్ప ఫోన్‌లో మాట్లాడాలంటే జంకుతున్నట్లు సమాచారం. టిఆర్‌ఎస్, బిజెపి, కాంగ్రెస్ నేతలే కాదు.. ఇతర పార్టీ శ్రేణులను సైతం ఫోన్‌లు ముచ్చెమటలు పట్టిస్తున్నాయని తెలుస్తోంది. ఇదే అంశం ప్రస్తుతం హుజురాబాద్‌లో హాట్ టాపిక్‌గా మారింది.ఫోన్ ట్యాపింగ్ ప్రచారం పెద్దఎత్తున సాగుతుండడంతో హుజురాబాద్‌లోని ఐదు మండలాల నేతలు సైతం రెగ్యులర్ ఫోన్లు కూడా మాట్లాడటం లేదట. ఎవరైనా ఫోన్ చేస్తే తర్వాత కలుద్దాం అంటూ పొడిపొడిగా సమాధానమిస్తున్నారు. లేకుంటే వాట్సాప్ కాల్ చేయమని సూచిస్తున్నారట. అధికార టిఆర్‌ఎస్ నేతలైతే.. సెల్‌ఫోన్ చేతిలో ఉన్న శత్రువుగా మారిందని వ్యాఖ్యానిస్తున్నారట. ఈ విషయంలో ఇప్పటికే ఒకరిద్దరు నేతలు పార్టీ ముఖ్యనేతలతో చీవాట్లు తిన్నారట. అప్పటి నుంచీ అంతా వాట్సాప్ కాల్స్‌కే ప్రాధాన్యం ఇస్తున్నారట.హుజురాబాద్ టిఆర్‌ఎస్‌లో కొందరు మాజీ మంత్రి ఈటల రాజేందర్‌కు అనుకూలంగా ఉన్నట్లు ముఖ్య నేతలు అనుమానిస్తున్నారట. దీంతో వారెవరో తెలుసుకునేందుకే అధికార పార్టీ నేతల నిఘా విభాగాలు స్పెషల్ ఫోకస్ పెట్టినట్లు ప్రచారం జరుగుతోంది. స్మార్ట్‌ఫోన్లు కొంతమంది నాయకుల ఇంటర్నల్ విషయాలను బట్టబయలు చేస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. కొన్ని కంపెనీల మొబైల్స్‌లో ఆటోమెటిక్ కాల్‌రికార్డింగ్ ఆప్షన్ ఉండటంతో.. అది తెలియక ఇబ్బంది పడుతున్న నాయకులు చాలామందే ఉన్నారట. పాడి కౌశిక్ రెడ్డిపై కాంగ్రెస్ వేటు వేయడానికి ముందు ఆయన ఒక యువకునితో మాట్లాడిన ఆడియో వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఇదే విధంగా ఎవరి ఫోన్లో ఎవరిగుట్టు దాగుందో అంతుచిక్కని పరిస్థితి ఉందట. హుజూరాబాద్ నాయకులకు ప్రస్తుతం ఇదే భయం పట్టుకుంది.మొత్తానికి చేతిలో కాస్ట్‌లీ ఫోన్ ఉంటే.. నలుగురిలో తమ ప్రతిష్ట పెరుగుతుందనుకునే నేతలు.. ఇప్పుడు అదే సెల్‌ఫోన్‌ను చూసి ఆటంబాంబులా ఫీలవుతున్నారు. తమ రాజకీయ భవిష్యత్‌కు ఆటంబాంబులా మారిందని ఆందోళన పడుతున్నారు. ఒకప్పుడు గంటలు గంటలు మాట్లాడినవారు సైతం.. సరే.. చూద్దా?ం చేద్దాం అంటూ పొడిపొడి మాటలతో సరిపెట్టేస్తున్నారు. మొత్తానికి ఒక ఉపఎన్నిక.. ఫోన్ ట్యాపింగ్ అన్ని పార్టీల నేతలకు ముచ్చెమటలు పట్టిస్తోంది.




## కొత్తగా 200 మద్యం షాపులు

హైదరాబాద్,ఆగష్టు 25, ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణ ప్రభుత్వం ఆదాయం పెంచుకునేందుకు అనేక మార్గాలను అన్వేషిస్తోంది. ఇదే క్రమంలో మరిన్ని మద్యం షాపులను పెంచేందుకు ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. ఈ ఏడాది అక్టోబర్ నాటికి ఇప్పుడున్న 2,216 వైన్స్ షాపుల లైసెన్సులు ముగుస్తాయి. మద్యం షాపులకు వేలం తప్పని సరిగా జరిగి తీరుతుంది. దీంతో కొత్త ఎక్సైజ్ పాలసీని అమలు చేయాలని రాష్ట్ర సర్కార్ భావిస్తోంది.ఇందుకోసం ప్రభుత్వంలోని ఎక్సైజ్ విభాగం.. కొత్త మద్యం పాలసీని సెప్టెంబర్ చివరి నాటికి తేవాలని చూస్తోంది. ఇందులో భాగంగానే.. అదనంగా మరో 200 మద్యం షాపులకు లైసెన్సులు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. అయితే.. ఇటీవల కొత్తగా 80 బార్లకు ప్రభుత్వం పర్మిషన్లు ఇచ్చింది, కానీ, రకరకాల కారణాలతో అవి ప్రారంభం కాలేదు. దీని కరోనా తోడవడంతో బార్‌లు తెరిచేందుకు వ్యాపారులు ముందుకు రాలేదు. అయితే, లిక్కర్ షాపుల విషయంలో అలాంటి పరిస్థితి ఉండకపోవచ్చని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ భావిస్తోంది.నిజానికి తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత? లిక్కర్ షాపుల సంఖ్యను ప్రభుత్వం ఏనాడూ పెంచలేదు. ఏడేళ్లుగా అవే షాపులకు టెండర్లు నిర్వహిస్తోంది. జనాభా పెరగడంతో పాటు షాపుల సంఖ్యను కూడా పెంచితే బాగండని అధికారులు ప్రభుత్వం ముందు ఓ ప్రతిపాదన పెట్టారు. కొత్త షాపులను కొత్త మండలాలు, మున్సిపాలిటీలు, కొత్త ఏరియాల్లో ఓపెన్ చెయ్యాలన్నది అధికారుల ప్రతిపాదన. ఎక్కడైతే తరచూ మేళాలు, వేడుకలు, పండుగలు, ఫంక్షన్లు, కార్యక్రమాల వంటివి తరచూ జరుగుతూ ఉంటాయో.. అలాంటి చోట కొత్త లిక్కర్ షాపులను తెరవాలని కోరుతున్నట్లు తెలుస్తోంది.రెవెన్యూ పెంచుకునేందుకు ఈసారి లిక్కర్ షాపుల వేలం లైసెన్స్ ఫీజును కూడా పెంచనున్నట్లు తెలుస్తోంది. తద్వారా అదనంగా రూ. 1,200 కోట్ల రెవెన్యూ రాబట్టాలనే టార్గెట్ ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం ఎక్సైజ్ శాఖ నుంచి సంవత్సరానికి రూ. 9,000 కోట్ల ఆదాయం వస్తోంది. 2015-2017 వేలంలో? అప్లికేషన్ ఫీజు రూ. 50,000 ఉంది. ఆ తర్వాతి రెండేళ్లకు జరిగిన వేలంలో ఆ ఫీజును రూ.లక్ష చేశారు. మళ్లీ రెండేళ్ల తర్వాత ఇప్పుడు దాన్ని రూ. 3లక్షలు చెయ్యాలనే ప్రతిపాదన కూడా ఉన్నట్లు తెలుస్తోంది. మరి దీనిపై మద్యం షాపుల ఓనర్లు ఎలా ఫీలవుతారు. మద్యం ధరలు పెంచకుండా? ఫీజు ధర పెంచితే వారు ఒప్పుకుంటారా అనే దానిపై ప్రభుత్వం చర్చించుకుంటోంది.అధికారులు చెబుతున్న దాని ప్రకారం? తెలంగాణ ప్రభుత్వం లిక్కర్ షాపుల లైసెన్సింగ్ ఫీజ్ కూడా పెంచబోతోందని తెలిసింది. ప్రస్తుతం ఈ ఫీజు నాలుగు స్లాబుల్లో ఉంది. అంటే రూ. 45 లక్షలు, రూ. 50 లక్షలు, రూ. 80 లక్షలు, రూ. 1.20 కోట్లు. ఈ ఫీజులను 5 శాతం నుంచి 8 శాతం పెంచాలి అనే ప్రతిపాదన ఉంది. ప్రభుత్వం.. లైసెన్స్ ఫీజును 5 శాతం పెంచితే అప్పుడు ఫీజు రూ. 47.50 లక్షలు, రూ. 52.50 లక్షలు, రూ. 84లక్షలు, రూ. 1.26 కోట్లు అవ్వగలదు. ఇవన్నీ అంచనాలు మాత్రమే? పెంచుతుందా లేదా అన్నది అప్పుడే కచ్చితంగా చెప్పలేం అని కూడా అధికారులు అంటున్నారు.

## మునగాల వద్ద రోడ్డు ప్రమాదం.. 12 మందికి గాయాలు

సూర్యాపేట, ఆగష్టు 25, ప్రజాపాలన ప్రతినిధి:సూర్యాపేట జిల్లా మునగాల మండలం ఆకుపాముల వద్ద శ్రీకృష్ణ ట్రావెల్స్ బస్సు.. అదుపు తప్పి బోల్తా పడింది. కాకినాడ నుంచి హైదరాబాద్ వెళ్తుండగా ఘటన జరిగింది. ప్రమాదంలో సుమారు 12 మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాద సమయంల్లో బస్సులో 33 మంది ప్రయాణికులు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం కోదాడ ఆస్పత్రికి తరలించారు.


## చర్ల పటేల్ గూడెం లో పెద్దమ్మ తల్లి దేవత బలిపీఠం సింహవాహన ప్రతిష్ట




ఇబ్రహీంపట్నం, ఆగస్టు 25 ప్రజా పాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం మండలం చర్ల పటేల్ గూడెం గ్రామంలో తేదీ 26 గురువారం నుండి 29 ఆదివారం వరకు పెద్దమ్మ తల్లి దేవత బలిపీఠ సింహవాహన ప్రాణప్రతిష్ట మరియు అమ్మవారికి బోనాల సమర్పణ పలహార బండ్లు ఊరేగింపు పలు కార్యక్రమాలు ప్రతిష్ట పురోహితులు శ్రీ రేవల్లి రాజు శర్మ చండీ ఉపాసకులు శ్రీ శతాధిక ప్రతిష్ట చార్యుల ఆధ్వర్యంలో బోనాల వేడుకలు జరుగుతాయని గ్రామ ప్రజలందరూ పాలక వర్గానికి, యాదవ సంఘం సభ్యులకు కరోనా నిబంధనలు పాటిస్తూ సహకరించాలని చర్ల పటేల్ గూడా గ్రామ సర్పంచ్ కంబాలపల్లి గీతం రామ్ రెడ్డి తెలిపారు. వేణుగోపాల యాదవ సంఘం సభ్యులు చర్ల పటేల్ గూడెం గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమ వివరాలు: 26వ తేదీ గురువారం సాయంత్రం 4 గంటలకు గ్రామ ప్రధాన వీధుల్లో అమ్మవారి విగ్రహ ఊరేగింపు, 27వ తేదీ శుక్రవారం ఉదయం 8 గంటల నుండి గణపతి పూజ , పుణ్యాహవాచనం, పంచగవ్య ప్రాశనం, గోపూజ, కంకణధారణ,యాగశాల ప్రవేశం, యోగిని వాస్తు క్షేత్రపాలక నవగ్రహ సర్వతోభద్ర కలశపూజలు, అంకురారోపణం, అగ్ని ప్రతిష్ట, జలాధివాసం,యజ్ఞం, హారతి, 108 మృత్తి కాకలశాలతో మహా స్నపనం, ధాన్యది వాసం, హోమం, పూజలు, జపాలు, పారాయణాలు, జీవతత్వం ప్రాణకళాహోమాలు , శయాదివాసం, పుష్ప ఫలవస్త్రాధి వాసాలు, హారతి రాత్రికాల ముహూర్తము నందు యంత్ర ప్రతిష్ఠ 28 శనివారం రోజున పాతకాలం పూజలు, హోమాలు , గర్త పూజలు, పీటపూజలు, పెద్దమ్మతల్లి విగ్రహ బలిపీఠం సింహవాహన ప్రాణప్రతిష్ఠ ధర్మ దర్శనం, హారతి 29 ఆదివారం రోజున అమ్మవారికి బోనాలు సమర్పణ తదితర కార్యక్రమాలు ఉంటాయని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలియజేయడం జరిగింది.

## ఉద్యానవన శాఖ ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ భారతి హెూళ్ళికేరి**



మంచిర్యాల బ్యూరో, ఆగస్టు 25, ప్రజాపాలన: జిల్లాలో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో చేపట్టే అభివృద్ధి పనులు కార్యచరణ రూపొందించుకొని ప్రణాళిక బద్ధంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ భారతి హెూళ్ళికేరి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఉద్యానవన, గ్రామీణాభివృద్ధి, ఎన్.సి. కార్పొరేషన్, గిరిజన శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సమగ్ర ఉద్యాన అభివృద్ధి పథకము భాగంగా చేపట్టే ప్రతి కార్యక్రమం ప్రణాళిక ప్రకారం నిర్వహించాలని, రైతులకు తోటల కొరకు పెంపకంలో భాగంగా మామిడి, జామ, బొప్పాయి తోటలకు సంబంధించిన రైతులకు 40 శాతం రాయితీ ఇవ్వడం జరుగుతుందని, 15 సం?ల పైబడిన మామిడి తోటలకు పునరుద్ధరణ కొరకు ఎకరానికి 8 వేల రూపాయల రాయితీ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్లాస్టిక్ మల్చింగ్లో భాగంగా కూరగాయల తోటలకు ఎకరానికి 6 వేల 400 రూపాయలు రాయితీ ఇవ్వడం జరుగుతుందని, సాగులో యాంత్రీకరణలో భాగంగా చిన్న ట్రాక్టర్లు, బ్రెష్ కట్టర్లు, ట్రాక్టర్ ఆధారిత స్ప్రేలను రాయితీ క్రింద రైతులకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి శ్యామ్రావు రాథోడ్, జిల్లా వ్యవసాయ అధికారి వీరయ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి.శేషాద్రి, జిల్లా ఎన్.సి. కార్పొరేషన్ అధికారి హర్ నాథెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి జనార్థన్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపాలన

సంపాదకీయం

గురువారం 26, ఆగష్టు 2021

# అదానీ ఎస్టేట్ అవుతున్న భారత్!

దేశంలో ఆరు లక్షల కోట్ల రూపాయల విలువైన ప్రజల ఆస్తుల నిర్వహణను ప్రైవేట్ సంస్థలకు అప్పగించాలని నిర్ణయించినట్లు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సోమవారంనాడు ప్రకటించారు. ఈ నిర్ణయం పర్యవసానాలు ఎలా ఉంటాయన్న విషయంపై వివిధవర్గాల్లో చర్చలు ప్రారంభమయ్యాయి. రహదారులు, రైల్వేస్టేషన్లు, విద్యుత్‌లైన్లు, టెలికాం టవర్లు, చమురు పైప్‌లైన్లు, బొగ్గు, మైనింగ్ ప్రాజెక్టులు, గోదాములు, చిన్న పట్టణాల్లో విమానాశ్రయాలు, ప్రభుత్వహోటళ్లు, క్రీడాస్టేడియంలు మొదలైనవాటిని ఇక ప్రైవేట్‌సంస్థలు నిర్వహిస్తాయి. ఇప్పటికే విమానాశ్రయాలు, విశాఖ ఉక్కుతో పాటు అనేక ప్రభుత్వ రంగ సంస్థల్ని వదిలించుకుంటున్న నరేంద్ర మోదీ ప్రభుత్వం ఇక రెండవ దశలో భాగంగా ప్రభుత్వ ఆస్తుల నిర్వహణను ప్రైవేట్ సంస్థలకు అప్పగించి నిధులు సమీకరించాలని నిర్ణయించింది. ఈ ఆస్తులను తాము అమ్మడం లేదని, వాటి యాజమాన్యం ప్రభుత్వ అధీనంలోనే ఉంటుందని ఆర్థికమంత్రి పైకి చెబుతున్నారు. అయితే ఆ ప్రైవేట్ సంస్థలు ఎంతకాలం ఈ ఆస్తుల నిర్వహణను కొనసాగిస్తాయో ఆమె చెప్పలేదు. ఉదాహరణకు అహ్మదాబాద్, జైపూర్, లక్నో, గౌహతి, తిరువనంతపురం, మంగళూరు విమానాశ్రయాలను గౌతమ్ అదానీ గ్రూపు 50ఏళ్ల పాటు నిర్వహించనుంది. ఈ కాలంలో విమానాశ్రయాల పూర్తి యాజమాన్యం అదానీ గ్రూపుకే ఉంటుంది. విమానాశ్రయాల డిజైన్, అభివృద్ధి, ఆధునికీకరణ, విస్తరణ, పునర్నిర్మాణం మొదలైన పనులను ఆ గ్రూప్ పూర్తిగా చేసుకోవచ్చు. ఈ 50 ఏళ్ల లోపు కేంద్రంలో ఎన్ని ప్రభుత్వాలు మారతాయో, ఈ లోపు ఆ విమానాశ్రయాల పరిస్థితి ఏమిటో ఎవరూ చెప్పలేరు. ఒకరకంగా ఇది అమ్మకాన్ని మించిన తీవ్రమైన నిర్ణయం. ప్రభుత్వ ఆస్తులను ప్రైవేట్ సంస్థలకు అప్పజెప్పడం వల్ల భారీ ఎత్తున మౌలిక సదుపాయాల కల్పన జరుగుతుందని నిర్మలా సీతారామన్ పేర్కొంటుంటే ఎన్నో దశాబ్దాలుగా నిర్మించిన ప్రభుత్వ ఆస్తులను కొల్లగొట్టేందుకే ఈ నిర్ణయం తీసుకున్నారని వ్యాఖ్యానించేవారు లేకపోలేదు. రూ.6 లక్షల కోట్లు పెట్టి ప్రభుత్వ ఆస్తులను హస్తగతం చేసుకున్నవారు వాటి నుంచి లాభాలను పిండుకోకుండా ఊరుకుంటారా అని ప్రశ్నించేవారున్నారు. ఇంకో కథనం ప్రకారం ఇప్పటికే రేవులు, విమానాశ్రయాలను తమ అస్మదీయులకు అప్పజెప్పేందుకు విధానాలను సడలించిన కేంద్రం ఇప్పుడు అదే అస్మదీయులకు ప్రభుత్వ ఆస్తులను అప్పగించే అవకాశాలు లేకపోలేదని విమర్శించేవారు కూడా ఉన్నారు. అంతిమంగా ప్రజలకు మేలు జరుగుతుందా, మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ ఆరోపించినట్లు పద్ధతి ప్రకారం లూటీ, చట్టబద్ధమైన దోపిడీకి ఆస్కారం కలుగుతుందా అన్నది వేచి చూడాల్సి ఉన్నది. సబ్ కా సాథ్ సబ్ కా వికాస్ అన్న నినాదంతో అధికారంలోకి వచ్చిన మోదీ కొంతమంది అస్మదీయులనే ప్రోత్సహించి, ఆశ్రిత పెట్టుబడిదారులను అందలం ఎక్కించే అవకాశాలు లేవని ఆయన అభిమానులు అంటారు. కాని గడచిన ఏడేళ్లలో అందుకు భిన్నంగా జరిగిందనే విషయాన్ని, అదానీ అనే గుజరాతీ వ్యాపారి ఈ ఏడేళ్ల కాలంలో ఎదిగిన వైనమే మనకు స్పష్టం చేసింది. ఒక మధ్యతరగతి జౌళి వ్యాపారుల కుటుంబంలో జన్మించిన అదానీ తన సోదరులకు ఉన్న చిన్న ప్లాస్టిక్ ఫ్యాక్టరీలో పనిచేసేవారు. 2001లో మోదీ ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆయన ఇచ్చిన ప్రోత్సాహం అదానీని బలపడేలా చేసింది. మోదీ గుజరాత్ నమూనా ప్రాచుర్యం పొందడానికి, అదానీ పారిశ్రామికవేత్తగా ఎదగడానికి అవినాభావ సంబంధం లేకపోలేదు. ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో అదానీ ప్రైవేట్ విమానాల్లో సంచరించిన మోదీ 2014లో కూడ అదానీ ప్రైవేట్ విమానంలోనే ఢిల్లీ చేరుకుని ప్రధానమంత్రి అయ్యారు. ఆ తర్వాత నరేంద్రమోదీ అదానీకి ఇచ్చిన ప్రోత్సాహం దాచేస్తే దాగని సత్యం. ఇవాళ అదానీ గ్రూపు గుజరాత్, గోవా, కేరళ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, ఒడిషాలలో 11 రేవులను స్వాధీనం చేసుకున్నది. ఒకే ఒక్క సంస్థకు రెండు కంటే ఎక్కువ విమానాశ్రయాలను హస్తగతం చేయకూడదని నీతీఆయోగ్ వెలిబుచ్చిన అభ్యంతరాలకు భిన్నంగా అదానీ గ్రూపు దేశంలోని 8 ప్రధాన విమానాశ్రయాలను చేజిక్కించు కుంది. గౌహతి, జైపూర్, త్రివేండ్రం విమానాశ్రయాలు చేపట్టేందుకు కూడా అదానీ గ్రూప్‌కు ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా మరో మూడునెలల సమయాన్ని పొడిగించింది. 1980లో కమాడిటీస్ ట్రేడర్‌గా వ్యాపారం ప్రారంభించిన అదానీ ఈ ఏడేళ్లకాలంలో చైనా కోటీశ్వరుడు జాన్ షాంషియాన్ తర్వాత ఆసియాలోనే రెండవ సంపన్నుడిగా ఎదిగారు. మొత్తం ప్రపంచంలో ముఖేశ్ అంబానీ ధనికుల జాబితాలో 13వ స్థానంలో ఉండగా అదానీ 14వ స్థానానికి ఎదిగారు. అదానీ ఎదుగుదలకు సంబంధించి అనేక ప్రశ్నలు ఉన్నాయి. ఆయన ఎదుగుదల సాఫీగా జరిగేందుకు మోదీ హయాంలో మౌలిక సదుపాయాలు, సౌరశక్తి, మైనింగ్, ఇంధనం మొదలైన అనేకవాటికి సంబంధించి విధానాలను సడలించిన మాట నిజం కాదా? ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ అత్యధిక లాభాలు ఆర్జిస్తున్న ఆరు ప్రధాన విమానాశ్రయాలను అదానీకి అప్పగించేందుకు ఎందుకు నిర్ణయించింది? అనుభవం లేని వారికి విమానాశ్రయాలను అప్పగించకూడదనే నిబంధనను, ఆర్థిక మంత్రిత్వశాఖ సిఫారసులను పక్కన పెట్టి అదానీకి ప్రయోజనం చేకూర్చిన విషయం మాటేమిటి? నిబంధనలను సడలించేందుకు మోదీ ప్రభుత్వం పరిపాలనా నిర్ణయాలను వేగంగా తీసుకోవడం జరిగిందా లేదా? అదానీకి అప్పగించడానికి ముందు ఆరు విమానాశ్రయాలలో భారీఎత్తున ప్రజాధనంతో ప్రభుత్వం మౌలిక సదుపాయాలను అభివృద్ధిపరిచింది. ఈ ప్రజాధనం ఇప్పుడు ప్రైవేట్ ఆస్తిగా మారింది. విమానాశ్రయాల వేలానికి నిర్ణయించిన టైమ్‌లైన్, నిర్ణయించిన నిబంధనలు ఇతర పోటీదారులను తప్పించి అదానీకి అనుకూలంగా మార్చేందుకే నన్న విమర్శలూ ఉన్నాయి. రేవులు, విమానాలే కాదు, అత్యధిక గ్యాస్ కాంట్రాక్టులు కూడా అదానీకే దక్కాయి, దేశంలో అనేక కంపెనీల థర్మల్ విద్యుత్ ప్రాజెక్టులు, సోలార్ పవర్ ప్రాజెక్టులు, డాటా సెంటర్లు అదానీ చేతుల్లోకి వచ్చాయి. కేంద్రప్రభుత్వ దర్యాప్తసంస్థల నుంచి తమను కాపాడుకోవాలనుకునేవారు, బ్యాంకులకు వేల కోట్లు ఎగవేసినవారు అదానీ శరణు జొచ్చి తమ కంపెనీలను సమర్పించుకున్న సందర్భాలు లేకపోలేదు. తమ విమానాశ్రయాన్ని నిర్వహించేందుకు అబూదాబీ, కెనడాకు చెందిన సంస్థలతో జీవీకే ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత కూడా అదానీకి అప్పజెప్పాల్సిన పరిస్థితి వచ్చింది. కీలకమైన కేసుల్లో చిక్కుకున్న ముఖ్యమంత్రులు కూడా అదానీని తమ రాష్ట్రంలో విస్తరించేందుకు తోడ్పడి తమ చర్మం కాపాడుకున్న ఉదంతాలూ ఉన్నాయి. కేంద్రమంత్రివర్గంలో పదవులు కావాలనుకున్నవారు సైతం అదానీని కలుసుకున్న సందర్భాలూ లేకపోలేదు. 2013లో అదానీ ఆస్తులు కేవలం గుజరాత్‌లోనే అత్యధికంగా ఉన్నాయి, ఇప్పుడు దేశమంతటా ఉన్నాయి. భారతదేశంలో కనీసం 260 నగరాల్లో అదానీ గ్రూపు ఉనికి కనపడుతోంది. 2013లో అదానీ గ్రూపుకు 44 ప్రాజెక్టులు ఉండేవి. 2018 నాటికి ఈ ప్రాజెక్టుల సంఖ్య 92కు చేరింది. బొగ్గుమైనింగ్, ట్రేడింగ్, రేవులు, షిప్పింగ్, రైల్వే, థర్మల్ విద్యుత్, పునరుత్పాదక ఇంధనం, విద్యుత్ ఉత్పాదన, పంపిణీ, వ్యవసాయోత్పత్తులు, వంటనూనెలు, ప్రజారవాణా, రియలెస్టేట్, శీతలీకరణ కేంద్రాలు, గోదాములు, రక్షణ రంగం ఇలా అనేక రంగాల్లో విస్తరించినట్లు అదానీ గ్రూప్ వెబ్‌సైట్‌ను చూసిన వారెవరికైనా అర్థమవుతుంది. గ్రీన్‌ఎనర్జీ విషయంలో అదానీ భారీ విజయాలు సాధించారు. అయితే కరోనా సమయంలో అనేక కంపెనీలు మూతపడుతుండగా, అదానీ గ్రూపుకు నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయో, విస్తరణ ఏ విధంగా జరుగుతోందో అధ్యయనం చేయాల్సిన విషయం. ఒక్క 2018లోనే అదానీ గ్రూపు రిలయన్స్ విద్యుత్ పంపిణీ వ్యాపారాన్ని రూ.12,300 కోట్లకు, జిఎంఆర్ ఛత్తీస్‌గఢ్ ప్లాంట్‌ను రూ.5,200 కోట్లకు, కట్టుపల్లి రేవును రూ.1950 కోట్లకు, బికనీర్, సికార్ల మధ్య విద్యుత్ పంపిణీ లైన్లను రూ.228 కోట్లకు కొనుగోలు చేసింది. ఒక్కో గ్యాస్ కాంట్రాక్టుకు రూ. 1500 కోట్ల చొప్పున పెట్టుబడి పెట్టి 25 ప్రాజెక్టులను చేపట్టింది, ఆంధ్రప్రదేశ్‌లో వచ్చే 20 ఏళ్లలో డాటా సెంటర్లకు రూ.70వేల కోట్లు, చెన్నైలోని కట్టుపల్లి రేవుపై మరో రూ.53వేలకోట్లను పెట్టుబడి పెట్టేందుకు సిద్ధపడింది. ఆస్ట్రేలియాలోని బొగ్గుగనులపై దాదాపు రూ.940 కోట్ల పెట్టుబడులు పెట్టింది. అదానీ, అంబానీలతో పాటు దేశంలో గుప్పెడు సంస్థలకు మాత్రమే మోదీ ప్రభుత్వం ఇస్తున్న తోడ్పాటు జగద్విదితమే. మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాత ఆయనతో పాటు విదేశాలకు వెళ్లిన పారిశ్రామిక, వ్యాపార, ప్రతినిధివర్గాల్లో అత్యధికులు అంబానీ, అదానీ గ్రూపులకు చెందినవారే. మోదీ వెళ్లిన అనేక దేశాల్లో ఈ గ్రూపులు ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. బ్యాంకులకు రుణాలు కట్టడానికి అనిల్ అంబానీ తన ఆస్తులు అమ్ముతున్న సమయంలోనే ఆయన కంపెనీ రిలయన్స్ డిఫెన్స్‌కు రాఫెల్ కాంట్రాక్టు లభించింది. ముఖేశ్ అంబానీ రిలయన్స్ 4జీ విజయగాథ వెనుక మోదీ ప్రభుత్వ విధానాల తోడ్పాటును కూడా ఎవరూ నిరాకరించలేరు. భారతదేశంలో ఒకప్పుడు ఒక కుటుంబం దేశ రాజకీయాలను శాసించేదని విమర్శలు ఎదుర్కొనేది. ఇప్పుడు ఒక వ్యక్తి, కొందరు వ్యాపారులు దేశ ఆర్థికవ్యవస్థను, రాజకీయాలను శాసించే పరిస్థితి ఏర్పడింది. మోదీ ప్రధాని అయిన తర్వాత ముంబాయి ఢిల్లీకి తరలి వచ్చిందనడంలో సందేహం లేదు. మంత్రిత్వశాఖలు, ప్రభుత్వ చట్టాలు, ఆలోచనావిధానం కొందరి ప్రయోజనాలను కాపాడేందుకే జరుగుతున్నాయని విమర్శలు వస్తున్నాయి. ఇప్పుడు ప్రభుత్వ ఆస్తులు కూడా అత్యధికంగా ఎవరి చేతుల్లోకి వెళతాయో ఊహించడం కష్టం కాదు. పైగా రాష్ట్రాలు కూడా తమ ప్రాంతాల్లో ప్రజా ఆస్తులను అమ్మేందుకు వీలు కల్పిస్తానని కేంద్రం చెబుతోంది. 2014లో పెద్దనోట్ల రద్దు వల్ల ఏర్పడిన దుష్పరిణామాలను మోదీ తట్టుకోగలిగారు. ఇప్పుడు రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత, ప్రభుత్వ ఆస్తులను ప్రైవేట్ సంస్థలకు అప్పగిచడం వల్ల ఏర్పడే దుష్పరిణామాలను ఆయన తట్టుకోగలరా లేదా అన్నది చెప్పలేం. తన వల్ల ప్రయోజనాలు పొందినవారే తనను కాపాడగలరన్న ధీమా మోదీ సర్కారుకు లేక పోలేదు.

# ప్రత్యేక చట్టంతోనే అనాథలకు రక్షణ

భారత దేశంలో నాలుగు కోట్ల మంది ఎటువంటి గుర్తింపుకు, ఆదరణకు నోచుకోని అనాథలు ఉన్నారని 2010 యూనిసెఫ్ లెక్కలు వెల్లడించాయి. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్లో 16 లక్షల మంది అనాథలు ఉంటే, తెలంగాణలో సుమారు 7 లక్షల మంది అనాథలు పదేళ్ళ క్రితమే ఉన్నారనేది స్పష్టం. నేడు తెలంగాణలో 13,24, 635 మంది వితంతు పింఛన్లు పొందుతున్నారు. వీరి పిల్లలు తండ్రిని కోల్పోయిన సెమీ ఆర్ఫన్స్. తల్లిని లేదా తల్లిదండ్రులు ఇద్దరినీ కోల్పోయిన అనాథల సంఖ్య 20-25లక్షల పైనే ఉంటుంది. తెలంగాణ ప్రభుత్వం ఒక ప్రత్యేక ఏజెన్సీ ద్వారా 'అనాథల సమగ్ర జన గణన' చేస్తేనే ఈ లెక్కపై స్పష్టత వస్తుంది. అపుడే 'ఎవరు అనాథ' అనే నిర్వచనంపై స్పష్టత వస్తుంది. అనాథల స్థితిగతులపై, వారికి దక్కాల్సిన rights and entitlementsపై దశాబ్దాలపాటు లోతుగా పనిచేసిన, కూలంకషంగా అధ్యయనం చేసిన ఈ వ్యాస రచయితలు భాగస్వాములుగా ఉన్న 'ఫోరమ్ ఫర్ ఆర్ఫన్ రైట్స్ అండ్ కమ్యూనిటీ ఎంపవర్మెంట్' (FORCE) వేదికలో మా ఇల్లు, ప్రజాదరణ ఆశ్రమం, ఎం.వి. ఫౌండేషన్, డాన్ బాస్కో నవజీవన్, బాలవికాస తదితర ఆశ్రమాల నిర్వాహకులు, స్వచ్ఛందసంస్థలు సభ్యత్వం కలిగి ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా పలుసంస్థలతో, ప్రభుత్వ యంత్రాంగంతో కలిసి పనిచేస్తూ ఆవాసం, విద్య, ఉపాధి తదితర అంశాల్లో అండదండలుగా ఉంటూ వస్తున్నది 'ఫోర్స్'. అనాథలను అన్ని రకాలుగానూ ఆదుకునేందుకు చట్టబద్ధమైన ప్రయత్నాలు జరగాలనే లక్ష్యంతో ఈ పదేళ్ళలోనూ ఢిల్లీతో సహా రాష్ట్రవ్యాప్తంగా సదస్సులు, వర్క్ షాపులు, వెబినార్‌ల ద్వారా వారి స్థితిగతులపై అవగాహన కల్పించడానికి ప్రయత్నిస్తూ వస్తున్నాం. రాజకీయ, అధికార, న్యాయరంగాల ప్రముఖులు ఎందరో వీటిలో పాల్గొనడంతో పాటు పార్లమెంటులోనూ, అసెంబ్లీలోనూ అనాథల విషయమై గళం ఎత్తడం, అక్కడక్కడా వారికి కొంత ఊరటనైనా కలిగిస్తూ జీవోలు వెలువడడం ఫోర్స్ ద్వారా పడిన ఒక ముందడుగు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా నెం. 34, నెం. 47 జీవోలు వచ్చాయి. ఈ అంశంపై 2015 సంవత్సరంలో అప్పటి తెరాస ఎంపీ, నేటి తెలంగాణ ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ లోక్‌సభలో ప్రైవేట్ బిల్లు ప్రవేశపెట్టారు. తదనంతర కాలం నుంచీ గల్లీలో, ఢిల్లీలో 'అనాథల కోసం ప్రత్యేక చట్టం' డిమాండ్ ఊపు అందుకుంది. తాము చేయని నేరానికి అనాథగా ముద్రపడి బంధువులు, చుట్టుపక్కలవారి వల్ల అనేక అవమానాలకు గురై ఈ బిడ్డలు జీవనపోరాటం సాగిస్తున్నారు. చదువుకోవాలన్న ఆశతో స్కూళ్ళకు వెళితే పుట్టిన తేదీ, కులం, ఇంటిపేరు, తల్లిదండ్రుల పేర్లు, చిరునామా వివరాలు, ఆధారపత్రాలు అడిగితే ఏమి చెప్పాలో తెలియక అనేక మంది విద్యాభ్యాసానికి దూరమవుతున్నారు. జీవితంలోని ప్రతిదశలో వాళ్లు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ బిడ్డలందరికీ బర్త్‌సర్టిఫికేట్ ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. 18 సంవత్సరాలు నిండినా వీరికి ఓటర్ గుర్తింపుకార్డు ఇవ్వడం లేదు. అడ్రస్‌ప్రూఫ్ లేదని ఆధార్‌కార్డు నిరాకరిస్తున్నారు, రేషన్ కార్డులు ఇవ్వడం లేదు. స్కాలర్‌షిప్ కోసం బ్యాంక్ అకౌంట్ తెరవాలన్నా అడ్రస్ ప్రూఫ్ లేదనే కారణంతో నిరాకరిస్తున్నారు. కనీసం మొబైల్ సిమ్ కార్డు కూడా వాళ్లు పొందలేకపోతున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే వాళ్లను భారతపౌరులు అనడానికి ఇన్నాళ్ళూ ఎటువంటి ప్రయత్నమూ జరగలేదు. తల్లి, తండ్రి ఉండి, అన్ని అవకాశాలున్నటువంటి వారికి ఉపకారవేతనం పొందే అవకాశాలు కల్పిస్తున్నారు. మరోవైపు ఎంతో కష్టపడి, అనేక ఇబ్బందులను అధిగమించి స్కూల్లో, కాలేజీల్లో చేరిన తర్వాత ప్రభుత్వం అందించే సహాయ సహకారాలను పొందడానికి అనాథ బిడ్డలకు మాత్రం కులం, ఆదాయం, నివాస ధ్రువీకరణపత్రాలు లేవనే కారణంతో ఉపకార వేతనం ఇవ్వడం లేదు. ఎలాంటి వ్యక్తిగత ఆస్తి లేని అనాథల గురించి వాస్తవాలు తెలుసని ఒక వైపు అధికారులు అంగీకరిస్తూనే, ఆదాయ ధ్రువీకరణ, కులధ్రువీకరణ, నివాసధ్రువీకరణ తదితర సర్టిఫికేట్స్ ఇవ్వడానికి నిబంధనలు, చట్టం ఒప్పుకోవని, తామేమీ చేయలేమని నిస్సహాయతను వ్యక్తం చేస్తున్నారు. అన్ని కులాలవారికి, మతాలవారికి, క్రీడలు, ఎన్‌సిసి, వికలాంగులు, ఎన్ఆర్ఐ, బీసీ తదితర విభాగాలకు చెందినవారికి ఉద్యోగ నియామకాల్లో ప్రత్యేక కోటా కల్పిస్తున్నారు. ఎలాంటి సొంత ఆస్తులు లేని అనాథ బిడ్డలకు మాత్రం ఏ కోటాలోనూ అవకాశం కల్పించడంలేదు. మరీ ముఖ్యంగా %జీబజవఅఱశ్రీవ జీబర్‌ఱషవ ూష్, జచీజూ% లాంటి కేంద్రచట్టాలలో స్పష్టత లేకపోవడం వల్ల 18 ఏళ్ళ తర్వాత వీరి భవిష్యత్తు అగమ్యగోచరం అయింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ నెల 1న జీవో నెంబర్ 1729 ద్వారా అనాథల స్థితిగతుల అధ్యయనం గురించి మంత్రివర్గ ఉపసంఘం వేయడం ఈ దిశలో పడిన ఒక మేలిమి అడుగు. పదవ తరగతి అనాథ విద్యార్థిని ఒకరు 'నేను పది పాసయిన తర్వాత పంపించేస్తే ఎక్కడికి పోవాలి సారూ' అని ముఖ్యమంత్రిని ప్రశ్నించిన సంఘటన ఆయనను కదిలించి నేడు కొత్తవిధాన రూపకల్పన కోసం మంత్రివర్గ ఉపసంఘం వేసే దిశగా పురికొల్పింది. ఇది ముఖ్యమంత్రి ఉదారత్వాన్ని సూచిస్తోంది. సమాజానికి సవాల్ అయిన అనాథబిడ్డల పరిస్థితులు, హక్కులపై దశాబ్దాలపాటు లోతుగా పనిచేసిన, కూలంకషంగా అధ్యయనం చేసిన మేము అనాథల నిర్వచనం, గుర్తింపు, వర్గీకరణ, హక్కులు, అభివృద్ధి సంక్షేమ ఫలితాలు దక్కేలా కొత్తచట్టం రూపకల్పన జరగాలని ప్రతిపాదించాం. దాని ముసాయిదా ప్రతిని మంత్రివర్గ ఉపసంఘం చైర్ పర్సన్‌కు, సభ్యులయిన మంత్రులు అందరికీ అందజేసి ప్రత్యేక చట్టం మాత్రమే అనాథలకు రక్షణ ఇవ్వగలదని నొక్కి చెప్పాం. ఆ ముసాయిదా ప్రతి లోని అంశాలపై ఈ రంగంలో పనిచేస్తున్న వారితోనూ, పౌర సమాజంతోనూ రౌండ్ టేబుల్ సదస్సులు, వర్క్‌షాపులు నిర్వహించాం. వాటిలోంచి అతిముఖ్యమైన, కీలకమైన అంశాలను ఈ దిగువ 15 ప్రతిపాదనలుగా పేర్కొంటున్నాం. వీటిని పరిగణనలోకి తీసుకుని తెలంగాణ ప్రభుత్వం ఒక కొత్త చట్టం రూపకల్పన చేసి అనాథల జీవితాలకు భద్రత, రక్షణ కల్పించాలని, బాధ్యతవహించాలని ముఖ్యమంత్రి దృష్టికి ఈ వ్యాసం ద్వారా తేదలచాం. ఆ ప్రతిపాదనలు: 1. ఎవరు అనాథ (సామాజికంగా అణగారిన వ్యక్తి) అనే విషయంలో లోతైన పరిశీలనచేసి, వారికి సరైన నిర్వచనం ఇవ్వాలి. 2. పద్దెనిమిది ఏళ్ళలోపు పిల్లల కోసం ఉద్దేశించిన Juvenile Justice Act, CNCP (Child Rights Act) చట్టాలు అనాథలకు పూర్తి న్యాయం చేయలేవు కాబట్టి, వారి కోసం ప్రత్యేక చట్టం తేవాలి. 3. తల్లితండ్రి ఎవరో తెలియనివారికి ప్రభుత్వమే తల్లితండ్రిగా నమోదు కావాలి. వారు స్థిరపడేవరకు వారి రక్షణ, జీవితభద్రతకు ప్రభుత్వం చట్టబద్ధంగా బాధ్యతవహించాలి. 4. 'అనాథ' పదాన్ని 'సామాజికంగా అణగారిన వ్యక్తి'గా లేదా మరేదైనా గౌరవప్రదమైన పేరుతో పిలిచేలా మార్పు చెయ్యాలి. 5. తమ కులం ఏమిటో తెలియని అనాథలకు ప్రభుత్వరక్షణ, అభివృద్ధి, సంక్షేమ పథకాల లబ్ధి అందించటం పైన, లేదా ఇద్దరు అనాథలు పెళ్ళి చేసుకున్న సందర్భాల్లో వారి బిడ్డలకు సామాజికంగా, చట్టపరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎట్లా కులనిర్ధారణ చేయవచ్చో అన్న అంశంపైన లోతుగా పరిశీలించి, చట్టంలో వెసులుబాటు కల్పించాలి. 6. రాష్ట్రస్థాయి కమిషన్ ఏర్పాటు చేసి, పై చట్టం పటిష్ఠ అమలుకు చర్యలు తీసుకోవాలి. 7. రాష్ట్రస్థాయి ఫైనాన్స్ కార్పోరేషన్ ఏర్పాటు చేసి వారి అభివృద్ధి, సంక్షేమాలకు నిధులు కేటాయించాలి, వెచ్చించాలి. 8. ప్రత్యేక ప్రభుత్వ ఏజెన్సీల ద్వారా అనాథలపై సమగ్ర జనగణన చేసి, వారిని వర్గీకరించాలి. 9. అనాథలకు గుర్తింపుపత్రం ఇవ్వాలి. ఇది అన్ని ప్రభుత్వ పథకాల్లో అర్హతాపత్రంగా చెల్లుబాటు అయ్యేలా చట్టం చేయాలి. 10. అన్నిరకాల విద్య, ఉద్యోగం (గ్రూప్-1 స్థాయి వరకు), ఉపాధి, సంక్షేమ పథకాల లబ్ధిలో వారికి రిజర్వేషన్లు ఇవ్వాలి. 11. అనాథలకు ఉచిత వైద్య, ఆరోగ్య సేవలు, ప్రయాణ సదుపాయాలు కల్పించాలి. 12. అనాథ విద్యార్థులకు, నిరుద్యోగులకు స్కాలర్‌షిప్‌లు, స్టైపెండ్‌లు దక్కేలా చట్టంలో పొందుపరచాలి. 13. స్వయం ఉపాధి కల్పించుకోగల ఔత్సాహికులకు రుణాలు, సబ్సిడీల కల్పనలో ప్రాధాన్యం ఇవ్వాలి. 14. అనాథలకు సొంత ఇల్లు నిర్మించి ఇవ్వాలి. పెళ్లి చేసుకునే అనాథలకు కల్యాణలక్ష్మి తరహాలో, అంతకంటే మెరుగైన ఆర్థిక సహాయం ఇవ్వాలి. బీపీఎల్ కుటుంబాలకు ఇచ్చినట్టుగానే అన్ని ప్రభుత్వపథకాల ప్రయోజనాలను అనాథలకు అందించాలి. 15. సమాజపు చిన్నచూపుకు, అవమానాలకు, వేధింపులకు, వివక్షకు గురికాకుండా, వాటికి అడ్డుకట్ట వేసే లక్ష్యంతో ఎస్సీఎస్టీ అట్రాసిటీ యాక్ట్ తరహాలో అనాథలకు రక్షణ కల్పించాలి. దేశంలోనే ఇంతవరకు అనాథల కోసం సంపూర్ణమైన విధివిధానాలు కానీ ఒక ప్రత్యేక చట్టం కానీ లేవు. తెలంగాణ ప్రభుత్వం ఈ అంశాలపై దృష్టి సారించడం అభినందనీయం. గత ప్రభుత్వాలు కొన్ని జీవోలు తెచ్చినా వాటికున్న పరిమితుల వల్ల ఏవీ అమలు జరగలేదు. రాజ్యాంగంలో పౌరులందరికీ పొందుపరిచిన జీవించే హక్కు, గౌరవప్రదమైన జీవనం అనాథలకూ దక్కాలంటే సమగ్ర చట్టం రూపొందించడం ద్వారానే సాధ్యమవుతుంది. ఈ ప్రత్యేకచట్టం తెస్తే తెలంగాణ దేశానికే ఒక దిక్సూచి అవుతుంది. ముఖ్యమంత్రి పెద్దమనసుతో ఈ ప్రతిపాదనలను పరిగణనలోకి తీసుకుంటారనీ, భారతదేశంలోనే తెలంగాణ దార్శనికత అనాథల జీవితాల్లో కొత్త వెలుగు ప్రసరింపజేస్తుందని ఆశిస్తున్నాం. ఆయన "ఈ బిడ్డలు జీవితాల్లో సెటిల్ అయ్యేంతవరకూ ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించేలా మీరు విధానాల రూపకల్పన చేయండి" అంటూ మంత్రివర్గ ఉపసంఘానికి చేసిన దిశానిర్దేశం కార్యరూపం దాలుస్తుందని మనస్ఫూర్తిగా నమ్ముతున్నాం.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



వలిగొండ ఆగష్టు 25, ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని వెల్వర్తి గ్రామానికి చెందిన కూచిమల్ల నర్సింగ్ రావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతుని కుటుంబానికి వాట్సాప్ గ్రూప్ ద్వారా సేకరించిన 20 వేల ఐదు వందల రూపాయలను బుధవారం మృతుని భార్య నాగమణి కి కూచిమల్ల సుధాకర్ ఆధ్వర్యంలో అందజేశారు. అదేవిధంగా కడవేరు యాదగిరి సహకారంతో 50 కేజీల బియ్యాన్ని మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ గ్రామంలో నిరుపేదలు ఎలాంటి కష్టకాలంలో ఉన్న వెల్వర్తి యూత్ అసోసియేషన్ వారికి తోడుగా ఉంటుందని, యూత్ సహకారంతో భవిష్యత్తులో అనేక సేవా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. అదేవిధంగా ఆర్థిక సహాయానికి స్పందించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో మల్లం నరేష్,దాస బోయిన వెంకట్,మల్లం మహేష్, కూచి మల్ల శ్రీకాంత్, నాగేందర్,మద్దెల చిరంజీవి, కిరణ్, విజయ్, చందు, అంజయ్య,సోమలింగం, వంశీ, ప్రణీత్ లిలిలిమృతుని కుటుంబానికి ఆర్థిక సహాయంలిలిలి వలిగొండ న్యూస్: మండల పరిధిలోని వెల్వర్తి గ్రామానికి చెందిన కూచిమల్ల నర్సింగ్ రావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతుని కుటుంబానికి వాట్సాప్ గ్రూప్ ద్వారా సేకరించిన 20 వేల ఐదు వందల రూపాయలను బుధవారం మృతుని భార్య నాగమణి కి కూచిమల్ల సుధాకర్ ఆధ్వర్యంలో అందజేశారు. అదేవిధంగా కడవేరు యాదగిరి సహకారంతో 50 కేజీల బియ్యాన్ని మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ గ్రామంలో నిరుపేదలు ఎలాంటి కష్టకాలంలో ఉన్న వెల్వర్తి యూత్ అసోసియేషన్ వారికి తోడుగా ఉంటుందని, యూత్ సహకారంతో భవిష్యత్తులో అనేక సేవా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. అదేవిధంగా ఆర్థిక సహాయానికి స్పందించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో మల్లం నరేష్, దాస బోయిన వెంకట్, మల్లం మహేష్, కూచి మల్ల శ్రీకాంత్, నాగేందర్, మద్దెల చిరంజీవి, కిరణ్, విజయ్, చందు, అంజయ్య, సోమలింగం, వంశీ, ప్రణీత్ కుమార్, రాము,ఆనందం,భగవంత్ తదితరులు పాల్గొన్నారు.

## మీర్ పేట్ కార్పొరేషన్ లో నూతన కిసాన్ మోర్చా కమిటీ ఎన్నిక



బాలాపూర్: ఆగష్టు 25, ప్రజాపాలన ప్రతినిధి: మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో కిసాన్ మోర్చా కమిటీని ఎన్నిక. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనీ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పెండ్యాల నరసింహ్మా ఆధ్వర్యంలో బుధవారం మీర్ పేట్ కార్పొరేషన్ బిజెపి కిసాన్ మోర్చా కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది. కిసాన్మోర్చా అధ్యక్షుడిగా గోలి శ్రీనివాస్ రెడ్డి.. ప్రధాన కార్యదర్శిగా గోపిశెట్టి శ్యామ్ రాజ్. ఉపాధ్యక్షులుగా పి. వేణుగోపాల్ రెడ్డి. రఘుమ రెడ్డి. కార్యదర్శిగా ఎస్ చిన్నారెడ్డి, ఎన్నికయ్యారు.విశాల్ మోర్చా అధ్యక్షుడు మాట్లాడుతూ... మీర్ పేట్ కార్పొరేషన్లో భాజాపా పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానను, నాపై నమ్మకం ఉంది నాకు ఈ పదవి బాధ్యత ఇచ్చినందుకు కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షునికి స్థానిక కార్పొరేటర్లకు నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కోడూరు సోమేశ్వర్ కార్పొరేటర్లు, హరినాథ్ రెడ్డి, పసునూరి బిక్షపతి చారి. మమత ప్రవీణ్, సీనియర్ నాయకులు నాగరాజు, శ్యామ్ సుందర్. కశిరం యాదవ్. నవీన్ కుమార్ . నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఈవో మేడం విద్యా లత ఆకస్మిక తనిఖీ



భద్రాద్రి కొత్తగూడెం, సుజాతనగర్, ప్రజా పాలన ప్రతినిధి ఆగస్టు 25 : సుజాతనగర్, ఈరోజు సుజాత నగర్ జిల్లా పరిషత్ హైస్కూలు మరియు ప్రైమరీ స్కూల్లో జిల్లా పరిషత్ సీఈవో మేడం శ్రీమతి విద్యా లత గారు ఆకస్మిక తనిఖీ సందర్శించారు రు సెప్టెంబర్ 1 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా స్కూల్స్ అన్ని రీ ఓపెన్ చేస్తున్న కార్యక్రమంలో భాగంగా సీఈవో మేడం శ్రీమతి విద్యా లత గారు హైస్కూల్ నందు ఆకస్మిక తనిఖీ నిర్వహించి గదులు అన్నిటిని పారిశుధ్య పనులను సందర్శించారు వీరి వెంట ఎంఈఓ గారు కార్యాలయ జూనియర్ సహాయకులు శ్రీనివాసరావు గారు సుజాతనగర్ జిల్లా పరిషత్ హై స్కూల్ హెడ్ మాస్టర్ మరియు ఇంచార్జి కార్యదర్శి దివాకర్ మరియు గ్రామ పెద్దలు పంచాయతీ కార్యదర్శి మొదలగువారు హాజరయ్యారు.

## పాఠశాలల ప్రారంభం పై అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఎం పీ డీ ఓ గోవిందరావు



దంతాలపల్లి ఆగస్ట్ 25 ప్రజాపాలన :సెప్టెంబరు ఒకటవ తారీఖు నుండి ప్రారంభం అవుతున్న స్కూల్స్ లో పిల్లల ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారి సౌకర్యార్థం శానిటేషన్ పనులు నీటి సౌకర్యం మరుగుదొడ్లను క్లీన్ చేయించడం స్కూల్ పరిసరాలలో గడ్డిని తొలగించడం క్లాస్ రూమ్ లో హైపోక్లోరైట్ స్ప్రే చేయించడం వంటి పనులు గ్రామ పంచాయతీ సిబ్బంది ద్వారా ఈరోజు చేయించడం జరిగింది మరియు మండల కేంద్రంలోని హై స్కూల్ టీచర్లు హెడ్ మాస్టర్ తో ఎం పి డి ఓ గోవిందరావు డాక్టర్ సతీష్ ఎం పి ఓ అప్సర్ పాషా, పంచాయతీ కార్యదర్శి లతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.

## హరితహారం పేరు పై తెచ్చిన చెట్లు ను 15 డివిజన్ లో పడేయడం సిగ్గుచేటు



బాలాపూర్: ఆగష్టు 25, ప్రజాపాలన ప్రతినిధి: బుధవారం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 15వ డివిజన్ కార్పొరేటర్ కార్పొరేషన్ మేయర్ హరితహారం పేరుమీద కార్పొరేషన్ ఈ సంవత్సరం బడ్జెట్ 38 కోట్ల ఈ బడ్జెట్లో సుమారు 10 శాతం నిధులు కార్పొరేషన్ నుంచి హరితహారం పేరు మీద, పచ్చదనం పేరు మీద ఖర్చు చేయాల్సిన టువంటి నిధులతో తీసుకువచ్చినఅటువంటి చెట్లను ఈ విధంగా సుమారు రెండు మూడు వందల చెట్లును టెంపుల్ పక్కన పడేసిన పట్టించుకునే నాథుడు, అధికారులు కరవయ్యారని స్థానికులు అపోహాలు చెందుతున్నారని కార్పొరేషన్ కార్పొరేటర్ బాలకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. టెంపుల్ వెనుక భాగంలో పడవేసిన చెట్లను ప్రతి ఒక్కరికి కళ్లకు కట్టినట్లు కనబడుతుందీని అన్నారు.కార్పొరేషన్ నిధులు ప్రజలు పన్నులు కట్టి మరి కార్పొరేషన్లో ఎమర్జెన్స్ పనులకు డబ్బులను ఇష్టానుసారంగా ఖర్చు చేసి ఇష్టం వచ్చినట్లుగా చెట్లను (మొక్కలు) తీసుకొచ్చి వాటిని వినియోగించుకోకుండా ఇలా చేయడం ఎంతవరకు సమంజసం ప్రజల సొమ్ము ను చెట్ల పేరు మీద తీసుకోచ్చి, ఇలా చెట్లను పడేయడం ఒక బాధ్యతారహితమైనటువంటి కార్పొరేషన్ మేయర్ పదవిలో ఉండి కూడా ఈ విధంగా జరగడం చాలా దురదృష్టకరమని, తమ గెలిచిన డివిజన్లో తమాకు తెలియకుండా జరుగుతుందా.... తెలిసి జరుగుతుందా.... అని ప్రజలందరూ అనుకుంటున్నారు. ప్రభుత్వం మాది... అధికారం మాదే...



అనే దిమ్మతో ఇలా చేస్తున్నట్టున్నారని అంటున్నారు. ఇలా చేసిన అధికారులను ఈ డివిజన్ సంబంధించిన కార్పొరేటర్ పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నామని, భారతీయ జనతా పార్టీ మీర్ పేట్ కార్పొరేటర్ మోడల బాలకృష్ణ, భాజపా దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రావణ్ కుమార్, భాజపా జనరల్ సెక్రటరీ గాజుల మధు తో పాటు తదితరులు దృశ్యాన్ని చూసి ఆశ్చర్యపోయారు.

## రహదారి ఏర్పాట్లను పరిశీలించిన పలు పార్టీల నాయకులు



బోనకల్లు, ఆగష్టు 25, ప్రజాపాలన ప్రతినిధి: బోనకల్ వ ు ం డ ల కేంద్రంలోని 118 రైల్వే గేట్ వద్ద అండర్ బ్రిడ్జి నిర్మాణం పనులు చే వ డ ు త ు న్న నే వ ధ్య ం లో ప్రత్యామ్నాయ%శీ%గా ఏర్పాటుచేసిన రహదారిని బుధవారం రోజున బోనకల్ మండలం లోని పలు రాజకీయ పార్టీల నాయకులు పరిశీలించడం జరిగింది రహదారిని పరిశీలించిన వారిలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు బోనకల్ మండలం సిపిఎం కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు బోనకల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు తదితరులు ఉన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ పనుల నిమిత్తం ప్రతిరోజు రైతు సోదరులు ఈ రహదారి గుండా వెళ్ళ వలసి వస్తుందని కావున రైతు సోదరులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు.

## శనివారం టీడీపీ అందోళనలు

నర్సీపట్నం, ఆగష్టు 25, ప్రజాపాలన ప్రతినిధి: పాలన చేతకాని ముఖ్యమంత్రి జగన్ రెడ్డి వల్ల నిత్యావసర వస్తువులు, పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు టాక్స్ లు విపరీతంగా పెరిగాయని మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడు అన్నారు. బుధవారం అయన మీడియాతో మాట్లాడారు. వీటిని నియంత్రించే క్రమంలో ఈ నెల 28 శనివారం అన్ని వర్గాలతో రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో టీడీపీ ఆందోళన కార్యక్రమం చేపడుతోంది. గ్యాస్ ధరలు విపరీతంగా పెంచి మహిళల కళ్లల్లో నీళ్లు తెప్పిస్తున్నారు. వీరికి బుద్ధి చెప్పాలంటే రెండ్రోజుల్లో జరిగే ఆందోళన కార్యక్రమం అందరూ విజయవంతం చేయాలి. నర్సీపట్నంలో సీబీఎం కాంపౌండ్ నుంచి ర్యాలీగా బయలుదేరి, ఆందోళన జరగనుందని అయన అన్నారు.

## కిస్టాపూర్ పంచాయతీ వాటాలు

సంగారెడ్డి, ఆగష్టు 25, ప్రజాపాలన ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం కిష్టారెడ్డి పేట్లో అవినీతి బాగోతం వెలుగులోకి వచ్చింది. కిష్టారెడ్డి పేట్ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఏర్పుల కృష్ణ, ఉప సర్పంచ్ ఎండి. ఫహీమ్లు వార్డు మెంబర్లకు వాటాలు పంచడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అమీన్ పూర్ మండలం .. కిష్టారెడ్డి పేట్ గ్రామ పంచాయతీ అవుటర్ రింగ్ రోర్డుకు సమీపంలో ఉండడంతో అక్కడ నూతన గృహ, అపార్ట్మెంట్ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. ఈ క్రమంలోనే గ్రామానికి చెందిన సర్పంచ్, ఉప సర్పంచ్ బిల్డింగ్ అనుమతలు పేరుతో, రోడ్ల నిర్మాణం, విలేజ్ డెవలప్ మెంట్ పేరుతో లక్షల రూపాయలు అవినీతికి పాల్పడ్డారు. ఇదిలా ఉంటే ఈ డబ్బును సర్పంచ్, ఉప సర్పంచ్లు వార్డు మెంబర్లకు వాటాలను గ్రామ పంచాయతీ కార్యాలయంలోనే పంచడం గమనార్హం. ఈ డబ్బుల పంపకానికి సంబంధించిన వ్యవహారమంతా గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉన్న సీసీ ఫుటేజ్లో రికార్డైంది. ఈ వీడియో కాస్త బయటకు రావడంతో పాలక మండలి సభ్యులు అడ్డంగా బుక్కయ్యారు. తమ అవినీతి కార్యక్రమానికి గ్రామ పంచాయతీనే అడ్డగా మార్చడంతో సర్వత్రా విమర్శలు ఎదురవుతున్నాయి. ఇదిలా ఉంటే గతంలోనే వీరిద్దరిపై అవినీతి ఆరోపణలు రావడంతో కలెక్టర్ వీరిని ఆరు నెలలపాటు సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. అయితే ఆర్డర్ ఇచ్చిన కేవలం 40 రోజుల్లోనే సస్పెక్షన్ క్యాన్సల్ కావడం గమనార్హం. ఇక తాజాగా బయట పడ్డ సీసీ కెమెరాల దశ్యాలు, ఆడియో ఆధారాలను వార్డ్ మెంబర్ దొంతి అశోక్ కలెక్టర్కు సమర్పించారు.



ఇబ్రహీంపట్నం, ఆగస్టు 25 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహంపట్నం నియోజకర్గములో సుమారు 4 వివాహా శుభకార్యాలకు హాజరయిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి మరియు ఎం ఎన్ ఆర్ టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

## వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



బోనకల్లు, ఆగష్టు 25, ప్రజాపాలన ప్రతినిధి: బోనకల్ మండల కేంద్రంలోని దివ్య దాయ వృద్ధాశ్రమంలో సుడా డైరెక్టర్ దేవభక్తుని కిషోర్ బాబు కుమారుడు కాశ్యప్ జన్మదినం సందర్భంగా వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ఆశ్రమ నిర్వాహకులు ఇజ్రాయిల్ మాట్లాడుతూ జన్మదినం సందర్భంగా వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. దుప్పట్లు పంపిణీ చేసిన కిషోర్ బాబుని వారి కుమారుడును వృద్ధులు వారు ఎన్నో ఉన్నతమైన స్థాయికి ఎదగాలని దీవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు ఇజ్రాయిల్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి పేదలకు వరం లాంటిది: రమా వెంకటేష్ యాదవ్



మేడిపల్లి, ఆగస్టు25 (ప్రజాపాలన ప్రతినిధి): ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిదని బోడుప్పల్ నగరపాలక సంస్థ 24 వ డివిజన్ కార్పొరేటర్ గుర్రాల రమా వెంకటేష్ యాదవ్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ఎంతో మందికి మేలుజరుగుతుందని, ఆపదలో ఉన్నవారికి ఆర్థికసహాయం తోపాటు మనోధైర్యాన్ని ఇస్తుందని అన్నారు.బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 24వ డివిజన్ లోని లబ్ధిదారులు బానోతులక్ష్మీకి 27.500, చంద్రయ్య కు 60వేల రూపాయలు చెక్కులను కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి చేతులమీదుగా స్థానిక కార్పొరేటర్ గుర్రాల రమా వెంకటేష్ యాదవ్ కలిసి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మేయర్ సామల బుచ్చి రెడ్డి, కార్పొరేషన్ టీఆర్ఎస్ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి, కార్పొరేటర్ చీరాల నర్సింహా, తెరాస నాయకులు కాటేపల్లి రాంచంద్రారెడ్డి, బంధారం శ్రీధర్ గౌడ్, యువజన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం



మధిర ఆగష్టు 25, ప్రజాపాలన ప్రతినిధి: మధిరలో.గుర్తు తెలియని మృతదేహం ఆత్కూరు క్రాస్ రోడ్ వద్ద గుర్తించగా.సదరు వ్యక్తి జాన్ పాషా ఆళ్లపాడు గ్రామం బోనకల్లు మండలనికి చెందిన వ్యక్తిగా గుర్తింపు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించిన పోలీసులు.. సమాచారం అందించిన మధిర రెస్క్యూ టీం దోర్నాల రామకృష్ణ నిస్సినీ ప్రత్యేకంగా అభినందించిన టౌన్ ఎస్ఐ సతీష్ కుమార్.

## ధరణి డయల్ ఇన్ గ్రీవెన్స్ 20 ఫిర్యాదులు: జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్



వికారాబాద్ బ్యూరో 25 ఆగస్ట్ ప్రజాపాలన : భూ సమస్యల సత్వర పరిష్కారం కొసం బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి నిర్వహించిన "డయల్ ఇన్ గ్రీవెన్స్ " కార్యక్రమంలో ఫోన్ కాల్స్ ద్వారా (20) ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ధరణి సమస్యలను పరిశీలించి త్వరగా పరిష్కరించడం జరుగుతుందని వారు సూచించారు. ప్రజల భూ సమస్యల సత్వర పరిష్కారం కొసం ప్రతి బుధవారం నిర్వహించే "డయాల్ ఇన్ గ్రీవెన్స్ " ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నం.08416256989 కు కాల్ చేయాలని వారు ఈ సందర్భంగా తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఈడిఎం మహమూద్ అలీ, ధరణి కోఆర్డినేటర్ నర్సింహా తదితరులు పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నం, ఆగస్టు 25 ప్రజాపాలన ప్రతినిధి : ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో వివిధ వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర యువనాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి.

# డెంగ్యూ వ్యాది పై అవగాహన



మధిర, ఆగష్టు 25, ప్రజాపాలన ప్రతినిధి:ఉదయం మధిర పట్నం లో సిపిఐ ఆఫీస్ రోడ్ లో కురువెళ్ల రెసిడెన్సీ నివాసం ఉంటున్న ఒక వ్యక్తికి డెంగీ పోసిటీవీ అని నిర్దారణ కాగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ తరుపున మలేరియా విభాగం డిఎంఒ సంధ్య ఆదేశాలు మేరకు నుండీ పిహెచ్సి దెందుకూరు డా.పుష్ప లత ఆధ్వర్యంలో పారామెడికల్ బృందం ఇంటింటికి జ్వరాలు సర్వే మరియు డ్రై డే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా మధిర మున్సిపల్ కమిషనర్ శ్రీమతి రమాదేవి ఆధ్వర్యంలో మున్సిపాలిటీ సిబ్బంది ఇంటింటికి గదులు లోపల స్ప్రేయింగ్ చేయించి నారు ఇంటింటికి డెవాటరింగ్ చేయించినారు ఈ కార్యక్రమం లో ఆరోగ్య పరివేక్ష కుడు లంకా కొండయ్య బృందం దోమలు నివారణపై కరపత్రాలు పంపిణి చేసినారు. ఈకార్యక్రమంలో ఎఎన్ఎం వై లక్ష్మి హెల్త్ అసిస్టెంట్ గుర్రం శ్రీను అంగన్వాడీ పద్మాలత ఐకేపీ ఆశ కార్యకర్తలు మెప్మా సిబ్బంది మధిర మున్సిపల్ సిబ్బంది మరియు మలేరియా ఫీల్డ్ వర్కర్ వేము వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| జి.వి. శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| సిహెచ్.ఆంజనేయులు | పరిగి | 966410714 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492417684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| ఓవి.దుర్గారావు | భద్రాద్రి కొత్తగూడెం | 9581872881 |
| జె.రాంబాబు | అశ్వరరావుపేట | 9505678245 |
| బి.శ్రీకాంత్ | భద్రాచలం | 9398430470 |
| సి.సుధీర్‌కుమార్ | సుజాతనగర్ | 9701992529 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేదు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కె.సత్యం | పటాన్‌చెరు | 9866500289 |


# పోచమ్మ దేవత ప్రతిష్టాపనకు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లకు ఆహ్వానం



ఇబ్రహీంపట్నం, ఆగష్టు 25, ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ 3 వార్డులో ఈనెల 26, 27 వ తేదీలలో పోచమ్మ దేవత ప్రతిష్టాపన మహోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ కప్పరి ప్రశాంతి, వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి కి ఆహ్వాన శుభ పత్రిక బుధవారం అందించడం జరిగిందని ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు తెలియజేశారు. 26వ తేదీ గురువారం ప్రతిష్ట పురోహితులు దూస శ్రీనివాస్, నల్లాన్ చక్రవర్తుల త్రివిక్రమ్ ఆచార్యులచే స్వస్తి వాచనము, గణపతి పూజ పుణ్యావాచనం, దీక్షాధారణ, అఖండ దీపారాధన, అగ్నిప్రతిష్టాపన, వాస్తు, నవగ్రహ, క్షేత్రపాలక, సర్వతోభద్ర ప్రధాన కలశస్థాపనములు, యజ్ఞం, జలాదివాసం, జలాదివాస హెూమము, ధన్యదివాసామ్, శయాదివాసం, హెూమం , మంత్రపుష్పం 27వ తేదీ శుక్రవారం ఉదయం 6 గంటలకు ఆహ్వాన దేవతాపూజ ప్రతి స్టాంగ హెూమం ,యంత్ర ప్రతిష్ట ఉదయం 11 గంటల 15 నిమిషాలకు అభిజిత్ లగ్నం సుముహూర్తం లో పోచమ్మ దేవత ప్రతి స్థాపన, మంగళ హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాదము, ఆశీర్వచనం జరుగుతాయని అంబేద్కర్ నగర్ కాలనీ ఆలయ నిర్మాణ కమిటీ వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోచమ్మ ఆలయ నిర్మాణ కమిటీ మూడో వార్డు కౌన్సిలర్ భర్తకి జగన్,పోచమ్మ ఆలయకమిటీ తెలిపారు.

# ఉప్పరిగూడలో జరిగిన అభివృద్ధి పనులు, పాఠశాలను పరిశీలించిన ఆడిషనల్ డి ఆర్ డి ఓ ఆర్డివో నీరజ





ఇబ్రహీంపట్నం, ఆగష్టు 25, ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నం మండలం ఉప్పరిగూడ గ్రామపంచాయతీ లోని పల్లె ప్రకృతి వనం, స్మశాన వాటిక, అవెన్యూ ప్లాంటేషన్ మరియు ఎన్ఆర్ఈజీఎస్ పనుల సెవెన్ రిజిస్టర్స్ లను అడిషనల్ డిఆర్డిఓ నీరజ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 1 నుండి పాఠశాలలు ప్రారంభం అవుతున్నందున గ్రామ పంచాయతీ సిబ్బంది ద్వారా తరగతి గదులు మరియు పాఠశాల ప్రాంగణంలో ఉన్న పిచ్చి మొక్కలు చెత్తాచెదారాన్ని తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హెచ్ మహేష్ బాబు, ఏ పీ ఓ లలిత, పంచాయతీ కార్యదర్శి రిషిక నేత, కుమార్ తదీ పాల్గొన్నారు.

# పాఠశాల ఆవరణాన్ని శుభ్రం చేయిస్తున్న సర్పంచ్

బోనకల్లు ఆగష్టు 25, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలోని విద్యాసంస్థలు గత రెండు సంవత్సరాలుగా కరోనా కారణంగా మూతబడి ఉండటంతో రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబరు ఒకటో తారీకు నుండి విద్యాసంస్థలు ప్రారంభించాలని ప్రకటించడంతో బోనకల్ మండల కేంద్రంలోని పాఠశాల ఆవరణాన్ని సర్పంచ్ భూక్యా సైదా నాయక్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికుల చేత పాఠశాల ఆవరణాన్ని శుభ్రం చేయించడం జరిగింది. అంతేకాకుండా సర్పంచ్ కూడా పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేస్తూ పాఠశాల ఆవరణాన్ని శుభ్రం చేయడం జరిగింది. అనంతరం సర్పంచ్ సైదా నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో కరోనా తగ్గినందున పాఠశాలలు ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది. అందువలన తల్లిదండ్రులందరూ తమ పిల్లలను పాఠశాలకు పంపించాలని అన్నారు. అదేవిధంగా పాఠశాల చుట్టూ ఉన్న చెత్త చెదారం పంచాయతీ సిబ్బంది చేత ఎత్తి వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్యా సైదా నాయక్, ఉప సర్పంచ్ యార్లగడ్డ రాఘవ, పంచాయతీ సెక్రెటరీ కిరణ్ మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏఈ లేక ఇబ్బందులు

ఎర్రుపాలెం ఆగష్టు 25, ప్రజాపాలన ప్రతినిధి: ఎర్రుపాలెం మండలం కేంద్రంలోని కరెంట్ సబ్ స్టేషన్ నందు కరెంట్ AE లేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం మధిర AE శరత్ కుమార్ ఎర్రుపాలెం ఇంచార్జీ గా కొనసాగుతున్నారు. ఈనెల 12 వ తేదిన కలెక్టర్ గౌతమ్ కి కూడా వినతి పత్రం అందజేశారు.కానీ ఇంతవరకు ఎర్రుపాలెం కు AE రాలేదు.ఇక్కడ ప్రజలు కూడా తమ ఇబ్బందులను ఎవరికి చెప్పాలి అనే సందేహం ఏర్పడింది. AE లేక తన చాంబర్ కూడా కాలీగా ఉంటోంది ప్రజలు రైతులు ఆందోళన చెందుతున్నారు

## తాత్కాలిక చెక్ పవర్ కొరకు వార్డు సభ్యుని ఎన్నిక



వలిగొండ ఆగష్టు 25, ప్రజాపాలన ప్రతినిధి:మండల పరిధిలోని కంచనపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ కి సంబంధించి ప్రస్తుతం కొనసాగుతున్న ఉప సర్పంచ్ వడ్లకొండ నరసింహ రాజీనామా చేయడంతో బుధవారం గ్రామ పంచాయతీ సమావేశం సర్పంచ్ కొముురెల్లి రమా బాలకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది గ్రామ పంచాయతీలో ఎనిమిది మంది వార్డు సభ్యులు ఓటింగ్ పాల్గొనగా మెజార్టీ సాధించిన జక్క రాజేంద్రకుమార్ రెడ్డిని తాత్కాలిక చెక్ పవర్ గా. గ్రామ పంచాయతీ కార్యదర్శి కుంభం జలంధర్ రెడ్డి సమక్షంలో ఎన్నుకోబడ్డారు ఈ సమావేశంలో వార్డు సభ్యులు ఎడమ రాఘవేందర్ రెడ్డి చిట్యాల లింగస్వామి కొలిచెల్మి పద్మ తదితరులు పాల్గొన్నారు

## కరోనా వ్యాక్సిన్ శిబిరం ప్రారంభించిన వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి



ఎర్రుపాలెం ఆగష్టు 25, ప్రజాపాలన ప్రతినిధి: రాజుల దేవరపాడు గ్రామపంచాయతీ పరిధిలో ప్రభుత్వ హాస్పిటల్ బనిగండ్లపాడు సిబ్బంది చే కరోనా వ్యాక్సిన్ శిబిరం గ్రామ సర్పంచ్ వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి చేతుల మీదగా ప్రారంభించారు ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న 18 సంవత్సరములు వయసు నిండిన ప్రతి ఒక్కరు వ్యాక్సిన్ వేయించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండార్ నరసింహారావు సెక్రెటరీ జి శ్రీనివాసరావు ఏఎన్ఎం నర్స్ రాణి అంగన్వాడి టీచర్స్ విజయలక్ష్మి నాగమణి సరస్వతి ఆశ వర్కర్ ఉషారాణి గ్రామ పెద్దలు పాల్గొన్నారు



# ధర్మపురి అరవింద్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన రవి కుమార్ యాదవ్, వి.గంగాధర్ రెడ్డి

శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి : నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ పుట్టిరోజు సందర్భంగా బంజారాహిల్స్ లోని వారి నివాసంలో రాష్ట్ర బిజెపి నాయకులు రవి కుమార్ యాదవ్, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి కాలువాతో సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ కంటెస్టెంట్ కార్పొరేటర్ రాధాకృష్ణ యాదవ్, రాష్ట్ర బీజేవైఎం కోశ అదికారి మారబోయిన రఘునాథ్ యాదవ్, శేరిలింగంపల్లి డివిజన్ బీజేపీ కంటెస్టెడ్ కార్పొరేటర్ కంచర్ల ఎల్లేష్, శేరిలింగంపల్లి ప్రొఫెషనల్ సెల్ కన్వీనర్ సాయి కిరణ్, సీనియర్ నాయకులు, కసిరెడ్డి రఘునాథ్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, కిరణ్, రాము, అర్జున్, గణేష్ ముదిరాజ్, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# చైర్ పర్సన్ మరియు కమీషనర్ జీలుగుమాడు నందు విస్తృత పర్యటన



మధిర ఆగష్టు 25, ప్రజాపాలన ప్రతినిధి: మధిర మునిసిపాలిటి పరిధిలోని ఒకటవ వార్డు జిలుగుమాడు నందు మునిసిపల్ కమీషనర్ ఎ.రమాదేవి మరియు చైర్ పర్సన్ యం.లత పారిశుధ్య పనులను పరిశీలించడం జరిగింది, అనంతరం రాష్ట్ర ప్రభుత్వ సూచనలమేరకు సెప్టెంబర్ 1 వ తారీకు నుండి అన్నీ స్కూల్స్ రి-ఓపెన్ చేస్తునందువల్ల కలెక్టర్ గారి ఆదేశాలమేరకు పట్టణంలోని ప్రభుత్వ స్కూల్ లను సానిటైజర్ చేసి, స్కూల్స్ అన్నీ శుభ్రంగా చేయమని సిబ్బందికి తెలియజేయడం జరిగింది, జీలుగుమాడు నందు ఉన్న స్కూల్ నీ శుభ్రం చేస్తుండగా కమీషనర్ గారు చైర్ పర్సన్ గారు పరిశీలించడం జరిగింది.పరిసరాలను శుభ్రముగా ఉంచుకోవాలని ఏరియా ప్రజలకు తెలియజేయడం జరిగింది.

## ప్రమాదమని విన్నవించినా పట్టించుకోని విద్యుత్ సిబ్బంది.. అనే శీర్షికు ప్రజా పాలన ఎఫెక్ట్



ఇబ్రహీంపట్నం, ఆగష్టు 25, ప్రజాపాలన ప్రతినిధి : :ఇబ్రహీంపట్నం మున్సిపల్ 20వ వార్డు లో ప్రమాదానికి గురైన విద్యుత్ స్తంభాన్ని తొలగించి నూతన విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేయాలని మంగళవారం ప్రజాపాలనలో వచ్చిన వార్తకు స్పందించి బుధవారం విద్యుత్ సిబ్బంది 20 వ వార్డులో నూతన విద్యుత్ స్తంభం ఏర్పాటు చేయడం జరిగింది.

# దోమల నియంత్రణలో.. భాగంగా ఇంటింటి సర్వే



బోనకల్లు ఆగష్టు 25, ప్రజాపాలన ప్రతినిధి: బోనకల్ మండలం ఆళ్లపాడు గ్రామం లో దోమల నియంత్రణలో భాగంగా ఇంటింటి సర్వే చేస్తూ దోమల స్థావరాలను వాటి పునాదులను ఆశ అంగన్వాడీలు అటక మీద ఉన్న దోమల స్థావరాలను వెలికితీస్తూ రాత్రి పూటా కూడా ఇంటింట సర్వే చేస్తూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని దోమలు లేకుండా చేయాలని జ్వర పిడితులను గుర్తిస్తూ సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వారి యొక్క శక్తి సామర్థ్యాలను దోమల నివారణ లో ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ దోమలపై నిఘా పెట్టి సర్వే చేస్తున్నటువంటి టీం కు సర్పంచ్ మర్రి తిరుపతిరావు అభినందనలు తెలియజేశారు ఈ విధంగా దోమల స్థావరాలను గ్రామ ప్రజలంతా లేకుండా చేయగలిగితే డెంగ్యూ అంతం చేయవచ్చని ప్రజలకు తెలియజేస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు రత్నకుమారి కళావతి అంగన్వాడి టీచర్లు పద్మ హుస్సేన్ బి గౌరమ్మ నాగరాజు పాల్గొన్నారు.

# పార్టీకి తలనొప్పిగా హుజూరాబాద్


## ఎమ్మెల్యేలలో అసంతృప్తి

హైదరాబాద్, ఆగష్టు 25, ప్రజాపాలన ప్రతినిధి: హుజూరాబాద్ ఉప ఎన్నికపై అధికార టీఆర్ఎస్ పార్టీ ప్రత్యేక ఫోకస్ పెట్టింది. సంక్షేమ పథకాల ప్రారంభానికి కేంద్రంగా, పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన విషయం తెలిసిందే. దీనికితోడు రోడ్లు, పెండింగ్ అభివృద్ధి పనుల పూర్తికి నిధులు మంజూరు చేస్తోంది. త్వరితగతిన పూర్తికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుండటంతో రాష్ట్ర వ్యాప్తంగా టీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలపై ప్రజల ఒత్తిడి రోజురోజుకూ పెరుగుతోంది. రాజీనామాలు చేయాలని డిమాండ్లు సైతం వస్తుండటంతో చేసేదేమి లేక అధికారపార్టీ ప్రతినిధులు అదిష్టానానికి మొరపెట్టుకుంటున్నారు. తమ నియోజకవర్గాలకు సైతం అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తులు చేస్తున్నారు. మాజీ మంత్రి ఈటల రాజేందర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడంతో హుజూరాబాద్ నియోజకవర్గంలో ఉప ఎన్నికలు అనివార్యమైన విషయం తెలిసిందే. అయితే ఈటల రాజీనామా చేసి తిరిగి బీజేపీ నుంచి పోటీ చేస్తుండటంతో అధికార పార్టీ ఆ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించింది. అభివృద్ధి పనులు చేపడుతోంది. వందల కోట్ల రూపాయల ప్రత్యేక నిధులు సైతం కేటాయిస్తోంది. దళితబంధు పథకాన్ని హుజూరాబాద్‌నే పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి సీఎం కేసీఆర్ ప్రారంభించిన విషయం విధితమే. అంతేగాకుండా రెండో విడుత గొర్రెల పంపిణీని సైతం ప్రారంభించడం, అభివృద్ధి పనులు సైతం వేగంగా జరుగుతుండటంతో రాష్ట్రంలోని మిగతా నియోజకవర్గ ప్రజలు ఆ నియోజకవర్గంపై దృష్టి సారించారు. అక్కడ జరుగుతున్న పనులు తమ నియోజకవర్గాల్లో జరిగితే బాగుండని తమతమ ఎమ్మెల్యేలపై ఒత్తిడి పెంచుతున్నారు. మీరు కూడా రాజీనామా చేసి నిధులు తేవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ఒత్తిడిని, డిమాండ్లకు ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితి ఎమ్మెల్యేలకు దాపురించింది. అధికార పార్టీ ఎమ్మెల్యేలపై రోజురోజుకూ రాజీనామాల డిమాండ్ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో కొందరు కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు రాజీనామాలు చేస్తామని అభివృద్ధికి హుజూరాబాద్ తరహాలో నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీంతో అధికార పార్టీపై మరింత ఒత్తిడి పెరిగింది. నకిరేకల్, కోదాడ నియోజకవర్గాల ప్రజలతో పాటు అన్ని నియోజకవర్గాల ప్రజలు వినతులు సైతం అందజేసిన సందర్భాలు ఉన్నాయి. రాజీనామాలతోనే నియోజకవర్గాలు అభివృద్ధి చెందుతాయని లేకుంటే ప్రభుత్వం నిధులు కూడా మంజూరు చేసే పరిస్థితి లేదనే అభిప్రాయం ప్రజల్లో నెలకొంది. దీంతో ఒత్తిడి తీవ్రమవుతోంది. ఎమ్మెల్యేలకు స్థానిక నియోజకవర్గాల్లో ఒత్తిడి పెరుగుతుండటంతో టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ను కొంతమంది ఎమ్మెల్యేలు కలిసినట్లు సమాచారం. హుజూరాబాద్ నియోజకవర్గానికి కేటాయిస్తున్న నిధులు తమ నియోజకవర్గాలకు కేటాయించాలని, పెండింగ్ పనుల పూర్తికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గాలకు వెళ్తే సమస్యలను పరిష్కరించాలని, నిధులు కేటాయించాలని అడుగుతున్నారని, చేసేదేమిలేక దాటవేత ధోరణిని ప్రదర్శిస్తున్నామని వాపోయినట్లు సమాచారం. తమకు హుజూరాబాద్ తరహాలో నిధులు కేటాయిస్తే నియోజకవర్గాల్లో సాఫీగా అభివృద్ధి పనులు చేసుకుంటామని లేకపోతే మా పరిస్థితి అగమ్యగోచరంగా తయారవుతుందని విన్నవించినట్లు ఓ ఎమ్మెల్యే పేర్కొన్నారు. మరి ప్రభుత్వం కేవలం అభివృద్ధిని హుజూరాబాద్‌కే పరిమితం చేస్తుందా? లేకుంటే రాష్ట్రం మొత్తం అదే విధానాన్ని అవలంభిస్తుందా? అనేది చర్చనీయాశంగా మారింది.

# రేవంత్ ముందు రెండు టాస్కులు

హైదరాబాద్, ఆగష్టు 25, ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి లక్ష్యం ఇప్పుడు ఒక్కటే?అది కేసీఆర్‌ని గద్దె దించడం. ఎంతోకాలంగా కేసీఆర్‌పై పోరాటం చేస్తున్న రేవంత్‌కు రాజకీయంగా ఎప్పుడు పెద్దగా కలిసిరాలేదనే చెప్పొచ్చు. టీడీపీలో ఉండగా కేసీఆర్‌పై పెద్ద ఎత్తున పోరాటం చేశారు. కానీ ఊహించని పరిణామాలతో రేవంత్‌కు ఎదురుదెబ్బలే తగిలాయి. అందుకే కాంగ్రెస్‌లోకి వచ్చి రేవంత్ పోరాటం మొదలుపెట్టారు. కానీ కాంగ్రెస్‌లో ఉండే అంతర్గత రాజకీయాల వల్ల కూడా రేవంత్‌కు, ఎప్పుడు కేసీఆర్‌కు చెక్ పెట్టే అవకాశాలు పెద్దగా రాలేదు.ఇప్పుడు పీసీసీ అధ్యక్షుడు అయ్యాక మాత్రం రేవంత్‌కు, కేసీఆర్‌కు చెక్ పెట్టే మంచి అవకాశం దొరికిందని చెప్పొచ్చు. అందుకే పిసిసి అధ్యక్షుడు అయిన దగ్గర నుంచి రేవంత్ దూకుడుగా ముందుకెళుతున్నారు. కేసీఆర్ ప్రభుత్వంపై నిత్యం పోరాటం చేస్తున్నారు. ఎలాగైనా నెక్స్ట్ కేసీఆర్‌ని గద్దె దింపేయాలని ప్రయత్నిస్తున్నారు. ప్రజా సమస్యలపై పెద్ద ఎత్తున పోరాటం చేస్తున్నారు.అయితే ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో రేవంత్ టార్గెట్ కేసీఆర్ ఒక్కరే కాదు. ఆ టార్గెట్ కంటే ముందు?రేవంత్ రెండు గండాలని దాటాలి. రెండు టాస్క్‌ల్లో రేవంత్ సక్సెస్ కావాలి. అవి ఏంటంటే?మొదట టీఆర్ఎస్‌కు కాంగ్రెస్ పార్టీనే ప్రత్యామ్నాయం అని నిరూపిస్తూనే, బీజేపీకి చెక్ పెట్టాల్సిన అవసరం ఉంది. తెలంగాణలో బీజేపీ కూడా పుంజుకుంటున్న విషయం తెలిసిందే. ఆ పార్టీకి చెక్ పెట్టి, తమకే టీఆర్ఎస్‌కు ఢీకొట్టే శక్తి ఉందని నిరూపించుకోవాలి.ఇక రెండు టాస్క్ వచ్చి?.ఇతర పార్టీల నుంచి బలమైన నాయకులని ఆకర్షిస్తూనే, తమ పార్టీ నుంచి నాయకులని బయటకు వెళ్లనివ్వకుండా చూసుకోవాలి. అలా చేయగలిగితే రేవంత్, కాంగ్రెస్‌ని చాలావరకు బలోపేతం చేసుకోగలరు. ఈ రెండు టాస్క్‌ల్లో సక్సెస్ అయితే, వచ్చే ఎన్నికల్లో కేసీఆర్‌కు ధీటుగా రేవంత్ నిలబడగలరు. లేదంటే అంతే సంగతులు.

# మూడో ప్రమాద హెచ్చరిక



మరోసారి ప్రమాదఘంటిక మోగింది. అప్రమత్తత అవసరాన్ని గుర్తు చేసింది. పెద్దల విషయంలోనే కాదు... పిల్లల కోసం కరోనాపై ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నామో సరిచూసుకొమ్మని పారా హుషార్ పలికింది. ఒక్కమాటలో, జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ (ఎన్ఐడీఎం) సారథ్యంలోని నిపుణుల కమిటీ తాజా నివేదిక కొత్త యుద్ధానికి సిద్ధం కమ్మని చెబుతోంది. వివిధ అధ్యయనాలు ఇప్పటికే చెప్పినట్టు కరోనా థర్డ్‌వేవ్ రావడం ఖాయమనీ, అది అక్టోబర్ ద్వితీయార్ధానికి తారస్థాయికి చేరుకోవచ్చనీ ఈ సంఘం ప్రధానమంత్రి కార్యాలయానికి తెలియజేసింది. ఈసారి పెద్దలతో సమానంగా పిల్లలకూ ముప్పుంది... పెద్ద సంఖ్యలో పిల్లలు కరోనాకు గురైతే, అవసరమైన వైద్య సిబ్బంది, వెంటిలేటర్లు, అంబులెన్సుల సహా వసతులే లేవని హెచ్చరించింది. ఇతర ఆరోగ్య సమస్యలున్న పిల్లలకూ, అంగవికలురకూ ముమ్మొందుగా టీకాలు వేయాలని సంఘం ప్రభుత్వానికి సూచించింది. ఇక, కరోనాతో సహజీవనంలో సరికొత్త సమరానికి సిద్ధం కావాల్సింది మనమే. 'ప్రజలకు సంకల్పం, మోదీ మార్గదర్శనం ఉంటే చాలు... అసలు థర్డ్ వేవ్ రానే రాద'ని దేశ కొత్త ఆరోగ్య మంత్రి పార్లమెంట్ సాక్షిగా సహచరుల చప్పట్ల మధ్య ఇటీవలే ప్రకటించారు. దురదృష్టవశాత్తూ, శాస్త్రీయ అధ్యయనంతో నిపుణులిచ్చిన తాజా నివేదిక అందుకు విరుద్ధంగా ఉందన్నమాట. సాక్షాత్తూ కేంద్ర హోమ్ శాఖ ఉత్తర్వుల మేరకు డాక్టర్ గగన్‌దీప్ కాంగ్ లాంటి పలువురు ప్రముఖ నిపుణులతో ఏర్పాటైన సంఘం ఇది. ప్రభుత్వమే వేసిన అంతటి సంఘం ఇలాంటి నివేదిక ఇచ్చిందంటే పాలకులు కచ్చితంగా ఆలోచించాల్సిందే! దేశంలోని వివిధ ప్రాంతాల్లో జూలై చివరి వారంలో కరోనా 'ఆర్' వ్యాల్యూ 0.96 నుంచి 1 పైగా పెరగడాన్ని బట్టి చూస్తే, థర్డ్‌వేవ్ ఇప్పటికే పడగ విప్పినట్టు అర్థమవుతోందని కూడా నిపుణుల నివేదిక పేర్కొనడం గమనార్హం. ఇప్పుడున్న టీకాల సత్తాను మించిన బలమైన, కొత్త వేరియంట్లు థర్డ్‌వేవ్‌లో వచ్చే ముప్పుందనేది నివేదిక సారాంశం. అయితే, కరోనా వచ్చినా ప్రాణాంతకం కాకుండా కాపాడే ఇప్పుడున్న టీకాలనైనా ఎంత వేగంగా వేస్తున్నాం? కరోనా పూర్తి కట్టడిలోకి వచ్చిందనుకున్న ఇజ్రాయెల్ లాంటి దేశాల్లోనూ కేసులు పెరుగుతున్నాయి. ఆ దేశం ఇప్పుడు బూస్టర్ డోస్‌గా మూడో డోస్ వేస్తుండడం గమనార్హం. మన దేశంలో 58.25 కోట్ల పైగా టీకా డోసులు వేశామని పాలకులు రొమ్ము విరుచుకుంటున్నారు. కానీ, అందులో 45.15 కోట్ల పైగా మొదటి డోసులే. మిగతా 13.10 కోట్లు రెండో డోసులు. దేశజనాభాలో 13.87 శాతం మందికే కరోనా టీకా రెండు డోసులూ వేయడం పూర్తయింది. అంటే, మన దేశంలో నూటికి 84 మందికి టీకాలు పూర్తిగా వేయనే లేదు. ఇది కేంద్ర ఆరోగ్యశాఖే చెప్పిన మాట. ఈ ఆగస్టులో తొలి పది రోజులతో పోలిస్తే, తరువాతి పది రోజుల్లో రోజువారీ వేస్తున్న టీకా డోసుల సంఖ్య 48.8 లక్షల నుంచి 57 లక్షలకు పెరిగింది. ఆ మేరకు సంతోషమే. కానీ, రోజుకు 98 లక్షల డోసులైనా వేస్తే తప్ప, ఈ ఏడాది చివరికి కనీసం వయోజనుల వరకైనా టీకాలేయడం పూర్తి కాదు. ఆ సంగతి పాలకులు గుర్తించి, టీకా ప్రక్రియ వేగం పెంచాల్సిందే. చిన్నారులకు ముప్పుందని తాజా నివేదిక మళ్ళీ చెబుతున్న నేపథ్యంలో వాస్తవ గణాంకాలు నిర్లక్ష్యం పనికి రాదని నిద్ర లేపుతున్నాయి. ప్రజారోగ్య రంగంలో గత పాలకుల నిర్లక్ష్యపు పాపం ఇప్పుడు శాపమైంది. దేశంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నేటికీ పిల్లల వైద్యులకు 82 శాతం కొరత ఉంది. ప్రజారోగ్య కేంద్రాల్లో 63 శాతం మేర టీకాల కొరత. ప్రజాసామ్యంలో అత్యున్నతమైన పార్లమెంట్ వేసిన ఓ స్థాయీ సంఘం వెల్లడించిన లెక్కలివి. ఇప్పుడే పరిస్థితి ఇలా ఉంటే, రేపు థర్డ్ వేవ్ వచ్చి భారీ సంఖ్యలో పిల్లలు కరోనా బారిన పడితే ప్రజారోగ్య రంగం కుప్పకూలడం ఖాయం. నిపుణుల ఆందోళన కూడా అదే! ఇదే సమయంలో నేటి ఏపీ సర్కారు కొంతకాలంగా ప్రజారోగ్యరంగంలో మౌలిక వసతులపై దృష్టిపెట్టి, మంచి ఫలితాలు చూపిస్తోంది. అదే ఇప్పుడు మిగతా దేశానికీ ఆదర్శం. అలాగే, గత వారం విరిసిన ఓ చిన్న వెలుగు రేఖ – 12 నుంచి 18 ఏళ్ళ లోపు పిల్లల కోసం మన దేశంలో తయారైన కొత్త టీకా. పిల్లలకు తగ్గట్టే సూది లేకుండా వేసే ఈ మూడు డోసుల 'జైకోవ్–డి' టీకాకు నిజానికి 66 శాతం మేర సామర్థ్యమే ఉంది. అయితేనేం, అత్యవసర వినియోగం కోసం భారత ఔషధ నియంత్రణ జనరల్ ఆమోదించింది. భారత్ బయోటెక్ తయారీ కోవ్యాగ్జిన్ తర్వాత ఈ కొత్త 'జైడస్ క్యాడిలా' మన దేశవాళీ రెండో టీకా. వచ్చేనెల పరిమితంగా అందుబాటులోకి వచ్చే ఈ టీకాతో పిల్లలకు కచ్చితంగా కొంత ఉపశమనమే. అయితే, దేశంలో 15 నుంచి 20 కోట్ల మేర ఉండే ఆ వయసు పిల్లల కోసం కేంద్ర సర్కారు సార్వత్రిక టీకా విధానంపై దృష్టి పెట్టడం అవసరం. ప్రైవేటుకే అంతా వదిలేస్తే కష్టం. ఈ కరోనా టీకాల బృహత్ కార్యక్రమం ప్రపంచం మొత్తానికీ ఉన్న బరువు, బాధ్యత. నిజానికి, బీద దేశాల్లో ఇప్పటికీ 2 శాతం జనాభాకే టీకాలు వేయగలిగారు. ఈ పరిస్థితుల్లో ఒకపక్క టీకాల ఉత్పత్తి, సరఫరా భారీగా పెంచాలి. మరోపక్క ఆ టీకాలు పరమౌషధంగా పనిచేసేలా చూసుకోవాలి. ఈ రెండూ పెను సవాళ్ళే. ఈ సవాళ్ళను భారత్ ఇప్పుడు అధిగమించాలి. దీపాలు వెలిగించి, పళ్ళాలతో చప్పుళ్ళు చేస్తే చాలు కరోనా పోతుందని చెప్పిన పాలకులున్న దేశంలో... తాజా నివేదిక మరోసారి 'శాస్త్రీయ దృక్పథంతో' ప్రజారోగ్య రంగంలో సన్నద్ధతకు పిలుపునివ్వడం కీలకం. భావిపౌరుల కోసం పాలకులు తక్షణ కార్యాచరణకు దిగితే మంచిది. ఎందుకంటే, ఆలస్యమ్... అమృతం విషం!

# ఐపీఎల్ ఫేజ్ 2 సందడి




ముంబై, ఆగష్టు 25, ప్రజాపాలన ప్రతినిధి: ఐపీఎల్ సెకండ్ ఫేజ్ కోసం రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) సరికొత్తగా రెడీ అవుతోంది. ముగ్గురు కొత్త వారికి చోటు కల్పించి టీమ్‌ను మరింత బలోపేతం చేసుకుంది. ఇందులో భాగంగా లంక టాప్ స్పిన్నర్ వానిందు హసరంగ, పేసర్ దుష్మంత చమీరాతో పాటు బిగ్‌బాష్?లో దుమ్మురేపిన సింగపూర్? ప్లేయర్? టిమ్ డేవిడ్‌ను కొత్తగా టీమ్‌లోకి తీసుకుంది. ఆడమ్ జంపా, డానియల్ సామ్స్, ఫిన్ అలెన్ ప్లేస్‌లో ఈ ముగ్గుర్ని తీసుకున్నట్లు ఫ్రాంచైజీ శనివారం ప్రకటించింది. అయితే ఎవరూ ఊహించని విధంగా ఆర్‌సీబీ హెడ్ కోచ్ సైమన్ కటిచ్.. పదవి నుంచి తప్పుకున్నాడు. వ్యక్తిగత కారణాలతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపాడు. ప్రస్తుతానికి కొత్త కోచ్‌గా ఎవరిని నియమించక పోయినా.. డైరెక్టర్ ఆఫ్ క్రికెట్‌గా వ్యవహరిస్తున్న మైక్ హెస్సన్.. చీఫ్ కోచ్‌గానూ కొనసాగుతాడని ఫ్రాంచైజీ తెలిపింది. యూఏఈలో పరిస్థితులను బట్టి తాము టీమ్‌లో మార్పులు చేశామని హెస్సన్ తెలిపాడు. 'చాలా రోజుల నుంచి వేం కప్ కోసం పోరాటం చేస్తున్నాం. టీమ్‌గా నిలకడను చూపిస్తున్నాం. ఇప్పుడు కూడా అదే కొనసాగించాలని కోరుకుంటున్నాం. అందుకే టీమ్‌లో మార్పులు చేశాం. హసరంగ, డేవిడ్, చమీరా కరెక్ట్ టైమ్‌లో రాకపోయి ఉండొచ్చు. అయినప్పటికీ మా పెర్ఫామెన్స్‌లో ఏమాత్రం తేడా ఉండదు. ఈ ఏడాది ఆరంభంలో ఎలా ఆడామో ఇప్పుడు దానిని కొనసాగిస్తాం' అని హెస్సన్ పేర్కొన్నాడు. టిమ్? డేవిడ్?ను ఆర్?సీబీ తమ టీమ్?లోకి తీసుకోవడంతో ఐపీఎల్‌లోకి తొలిసారి ఓ సింగపూర్ క్రికెటర్ వచ్చాడు. 6 .5 అడుగుల పొడవు ఉండే టిమ్ డేవిడ్.. ఇంటర్నేషనల్ క్రికెట్‌లో సింగపూర్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. అయితే వరల్డ్ వైడ్‌గా జరిగే టీ20 లీగ్‌లకూ అతను ఫ్రీలాన్స్ క్రికెటర్‌గా అందుబాటులో ఉంటాడు. ఇప్పటివరకు ఆడిన14 టీ20ల్లో 158 స్ట్రయిక్ రేట్‌తో 558 రన్స్ చేశాడు. బీబీఎల్, పీఎస్ఎల్‌తో కలిసి మొత్తం 42 మ్యాచ్‌లు ఆడగా, 1171 రన్స్ ఖాతాలో వేసుకున్నాడు. భారీ సిక్సర్లు కొట్టడంలో డేవిడ్ దిట్ట. సీనియర్ లెవెల్లో ఇప్పటికే 77 సిక్స్‌లు బాదాడు. 25 ఏళ్ల డేవిడ్.. బీబీఎల్‌లో హోబర్ట్ హరికేన్స్, పెర్త్ స్కాచర్స్‌కు ప్రాతినిధ్యం వహించాడు. డేవిడ్ తండ్రి రాడ్ డేవిడ్ కూడా సింగపూర్ మాజీ క్రికెటర్. సింగపూర్ పౌరసత్వం ఉన్న డేవిడ్ ఫ్యామిలీ.. పెర్త్?లో (ఆస్ట్రేలియా) స్థిరపడింది. ఆర్‌సీబీలోని మిగతా ఇండియన్ ప్లేయర్లు, సపోర్ట్ స్టాఫ్, టీమ్ మేనేజ్‌మెంట్ శనివారం బెంగళూరుకు చేరుకున్నారు. ఏడు రోజుల క్వారంటైన్ తర్వాత ఈ నెల 29న యూఏఈ బయలుదేరుతారు. మిగతా ఇంటర్నేషనల్ ప్లేయర్లు 29 నుంచి అక్కడికి చేరుకుంటారు. ఐపీఎల్ 14 రీస్టార్ట్‌కు టైమ్ దగ్గరపడుతున్న వేళ చెన్నై సూపర్ కింగ్స్‌కు ఓ గుడ్ న్యూస్. ఆస్ట్రేలియా పేసర్ జోష్ హేజిల్‌వుడ్.. సెకండ్ ఫేజ్ మ్యాచ్‌లకు చెన్నైకు అందుబాటులో ఉండనున్నాడు. ఈ విషయాన్ని సీఎస్కే సీఈవో కాశీ విశ్వనాథన్ వెల్లడించారు. సీఎస్కే హేజిల్‌వుడ్‌ను 2020లో రూ.2 కోట్ల భారీ మొత్తానికి కొనుగోలు చేసింది. ఆ సీజన్‌లో మూడు మ్యాచ్‌లే ఆడిన తను ఐపీఎల్ 14 సీజన్ ఫస్ట్ ఫేజ్‌కు దూరంగా ఉన్నాడు. దీంతో జోష్‌కు రీప్లేస్‌మెంట్‌గా ఆసీస్‌కే చెందిన బెరెన్‌డార్ఫ్‌ను సీఎస్కే టీమ్‌లోకి తీసుకుంది. కానీ బెరెన్‌డార్ఫ్ ఒక్క మ్యాచ్‌లోనూ బరిలోకి దిగలేదు. ఇప్పుడు జోష్ టీమ్‌లోకి రావడంతో టోర్నీ రీప్లేస్‌మెంట్ రూల్ ప్రకారం.. సీఎస్కే బెరెన్‌డార్ఫ్‌ను రిలీజ్ చేయాల్సి ఉంటుంది. అందరికంటే ముందే యూఏఈ చేరుకున్న సీఎస్కే, ముంబై ఇండియన్స్ జట్లు.. ప్రాక్టీస్‌లో నిమగ్నమయ్యాయి. దుబాయ్‌లోని ఐసీసీ అకాడమీలో సీఎస్కే వరుసగా రెండో రోజు ప్రాక్టీస్ చేసింది. కెప్టెన్ ధోనీ, రైనా ఫుట్‌బాల్ ఆడుతూ కనిపించారు. తర్వాత రెగ్యులర్ ట్రెయినింగ్ చేశారు. ఇంకోవైపు అబుదాబి బేస్‌గా ఉన్న ముంబై టీమ్.. శనివారం తమ రెండో ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొంది. ఇక, తమ ఆటగాళ్లు, వారి ఫ్యామిలీ మెంబర్స్ కోసం ముంబై ఫ్రాంచైజీ హోటల్లో సకల సౌకర్యాలు కల్పించింది. ప్లేయర్లంతా ఒక్క చోట సేదతీరేందుకు.. పెద్ద రూమ్‌లో సోఫాలు, బీన్ బ్యాగ్స్, భారీ స్క్రీన్ ఏర్పాటు చేసింది. అందులో టేబుల్ టెన్నిస్ బోర్డ్, బాస్కెట్‌బాల్ బోర్డ్ ఏరియాతో పాటు చిన్న పిల్లల కోసం ప్రత్యేకంగా ప్లేయింగ్ ఏరియాను కేటాయించింది. పంజాబ్ కింగ్స్ కూడా కొత్త ప్లేయర్ల కోసం ట్రై చేస్తోంది. జే రిచర్డ్‌సన్, రిలే మెరిడిత్ టోర్నీ నుంచి తప్పుకోవడంతో.. వీళ్లలో ఒకరి ప్లేస్‌లో నేథన్ ఎల్లిస్‌ను తీసుకుంది. అయితే రెండో రీప్లేస్‌మెంట్ కోసం.. నీల్ వాగ్నర్ (న్యూజిలాండ్), నవీన్ ఉల్ హక్ (అఫ్గానిస్తాన్), జాసన్ బెరెన్‌డార్ఫ్ (ఆస్ట్రేలియా), క్రిన్ గ్రీన్ ( సౌతాఫ్రికా), అంకిత్ రాజ్‌పుత్ (ఇండియా) రేస్‌లో ఉన్నారు. మరో రెండు రోజుల్లో చీఫ్ కోచ్ అనిల్ కుంబ్లే తుది నిర్ణయం తీసుకోనున్నాడని ఫ్రాంచైజీ వర్గాలు వెల్లడించాయి

# భారీగా పెరిగిన బిట్ కాయన్ విలువ

ముంబై, ఆగష్టు 25, ప్రజాపాలన ప్రతినిధి: బిట్‌కాయిన్ మళ్లీ 50 వేల డాలర్ల మార్క్‌ను క్రాస్ చేసింది. క్రిప్టో కరెన్సీలకు సంబంధించి పాజిటివ్ న్యూస్ వస్తుండడంతో బిట్‌కాయిన్, డోజ్‌కాయిన్, ఎథరమ్, స్టెల్లర్, కార్డొనా, బైనాన్స్ కాయిన్ వంటి క్రిప్టోలు భారీగా పెరుగుతున్నాయి. మార్కెట్ క్యాప్ పరంగా నెంబర్ వన్ వర్చువల్ కరెన్సీ అయిన బిట్‌కాయిన్, మూడు నెలల్లో మొదటి సారిగా సోమవారం 50 వేల డాలర్ల మార్క్‌ను టచ్ చేసింది. ఈ క్రిప్టో సోమవారం 2.65 శాతం ఎగిసి 50,430 డాలర్ల (రూ. 37.43 లక్షలు) వరకు చేరుకుంది. ఎథరమ్ కూడా 2.70 శాతం లాభపడి 3,344 డాలర్ల (రూ.2.48 లక్షల) ను టచ్ చేసింది. క్రిప్టో కరెన్సీలు సక్సెస్ కావాలని కోరుకుంటున్నానని, పర్సనల్‌గా బిట్‌కాయిన్, ఎథరమ్, డోజ్‌కాయిన్లను కొనుగోలు చేశానని కిందటి నెలలో బిలియనీర్ ఎలన్ మస్క్ ప్రకటించిన విషయం తెలిసిందే. కంపెనీలు తమ బ్యాలెన్స్ షీట్‌కు బిట్‌కాయిన్‌ను యాడ్ చేసుకోవడంపై ఆలోచించాలని ఆర్క్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్ ఎల్ఎల్‌సీ సీఈఓ క్యాథి వుడ్ కూడా సలహాయిచ్చారు. ఈ ప్రకటనలు క్రిప్టో కరెన్సీలపై పాజిటివ్ సెంటిమెంట్‌ను పెంచాయని ఎనలిస్టులు అభిప్రాయపడుతున్నారు. క్రిప్టోకరెన్సీ సెక్టార్‌లోకి అమెజాన్ ఎంటర్ అవుతుందనే వార్తలు, యూకేలోని కస్టమర్లు బిట్‌కాయిన్ కొనడానికి, అమ్మడానికి, హోల్డ్ చేయడానికి పే పాల్ హోల్డింగ్స్ అవకాశం కల్పించనుండడం క్రిప్టోల ర్యాలీకి కారణమవుతున్నాయి. యూఎస్‌కు వెలుపల పేపాల్ ఈ ఫీచర్‌ను విస్తరించాలని చూస్తోంది.చైనాలో క్రిప్టో కరెన్సీకి వ్యతిరేకంగా చర్యలు తీసుకోవడం, టెస్లా బిట్‌కాయిన్ పేమెంట్లను తీసుకోదని ఎలన్ మస్క్ ప్రకటించడం, అతిపెద్ద క్రిప్టో ఎక్స్ఛేంజి బైనాన్స్‌పై వివిధ దేశాల్లో రెగ్యులేషన్స్ పెరగడం, క్రిప్టోల్లో ప్రాఫిట్ బుకింగ్ జరగడం..వీటన్నిటితో ఈ ఏడాది మే తర్వాత క్రిప్టోలు పడడం చూశాం. ఈ ఏడాది జులైలో 30 వేల డాలర్ల (రూ. 22.12 లక్షల) కిందకు బిట్‌కాయిన్ పడింది. ఆ తర్వాత రికవరీ అయ్యి 30?40 వేల డాలర్ల మధ్య కదలాడిన ఈ క్రిప్టో కరెన్సీ, పాజిటివ్ న్యూస్ రావడం, తో ఈ నెల ప్రారంభంలో 40 వేల డాలర్లను క్రాస్ చేయగలిగింది. సోమవారం 50 వేల డాలర్ల (రూ. 37.11 లక్షల) మార్క్‌ను కూడా ఈజీగా బిట్‌కాయిన్ దాటింది. మార్కెట్ క్యాప్ పరంగా రెండో అతిపెద్ద క్రిప్టో అయిన ఎథరమ్ కూడా ఈ ఏడాది జులైలో 1,786 డాలర్ల (1.32 లక్షల) వరకు తగ్గింది.



## శ్రీదేవి సోడా సెంటర్ అంత సింపుల్ గా రెడీ అవ్వలేదు



సుదీర్ బాబు హీరోగా కరుణ కుమార్ దర్శకత్వంలో రూపొందిన 'శ్రీదేవి సోడా సెంటర్' మంచి బజ్ తో ఈనెల 27న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సినిమా ప్రమోషన్ లో భాగంగా చిత్ర యూనిట్ సభ్యులు ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించేందుకు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. అన్ని మీడియాల్లో కూడా ఈ చిత్ర యూనిట్ సభ్యులు సందడి చేస్తూ ఉన్నారు. తాజాగా ఈ చిత్ర నిర్మాతల విజయ్ చిల్లా మరియు శశి మాట్లాడుతూ సినిమా పూర్తి అయ్యి ప్రేక్షకుల ముందుకు వస్తుందని అనుకోలేదు. సినిమాకు వచ్చిన ఎన్నో అడ్డంకులు మరియు అవాంతరాలను ఎదుర్కొని ఇప్పుడు విడుదలకు సిద్దం అయ్యిందని వారు పేర్కొన్నారు.నిర్మాతలు ఇంకా మాట్లాడుతూ.. సినిమా షూటింగ్ ప్రారంభం అయిన రోజే తీసుకు వచ్చిన ఖరీదైన పెద్ద కెమెరా కింద పడి పగిలింది. దాంతో మొదటి రోజు షూటింగ్ క్యాన్సిల్ అయ్యింది. అయినా కూడా షూటింగ్ ను కంటిన్యూ చేస్తూ ఉండగా.. ఒక రోజు అసిస్టెంట్ కు కార్ వాన్ వద్ద కరెంట్ షాక్ కొట్టింది. ఆ సమయంలో షూటింగ్ పై నీలి నీడలు కమ్ముకున్నాయి. ఏదోలా షూటింగ్ మళ్లీ ప్రారంభించాం. ఒక సారి కార్ వాన్ గుంటలో ఇరుక్కు పోయి చాలా సమస్య అయ్యింది. ఈ సంఘటనలు అన్ని కూడా చెడు శకునాలుగా అనిపించినా కూడా షూటింగ్ ను ముందుకు తీసుకు వెళ్లాం.షూటింగ్ సాఫీగా సాగుతుంది అనుకున్న సమయంలో మళ్లీ ఒక సమస్య వచ్చింది. అదే మా కుటుంబంలో ఒకరు చనిపోవడం. దాంతో నెల రోజుల పాటు షూటింగ్ కు బ్రేక్ ఇవ్వాల్సి వచ్చింది. ఆ తర్వాత నుండి ఎలాంటి అవాంతరాలు లేకుండా సినిమా పూర్తి అయ్యి మంచి బజ్ తో విడుదలకు సిద్దం అయ్యింది. సినిమా ను ఒకానొక సమయంలో పూర్తి చేయడం అసాధ్యం అనుకున్నాం. కాని యూనిట్ సభ్యుల పట్టుదలతో సినిమా షూటింగ్ ను ముగించాం. మంచి అంచనాల మధ్య విడుదల చేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది అంటూ నిర్మాతలు చెప్పుకొచ్చారు.పలాస 1976 చిత్రంతో విమర్శకుల ప్రశంసలు దక్కించుకున్న దర్శకుడు కరుణ కుమార్ ఈ సినిమాతో మరోసారి కులం మరియు ప్రేమ కాన్సెప్ట్ తో సినిమాను తెరకెక్కించాడు. సుదీర్ బాబు మాస్ లుక్ తో పాటు హీరోయిన్ మరియు ఇతర పాత్రలను చూస్తూ ఉంటే సినిమా చాలా నాచురల్ గా ఆకట్టుకునే విధంగా ఉంటుందేమో అంటూ ప్రేక్షకులు మరియు విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## సుమని డీల్ చేయాలంటే ఏఎన్నార్ దిగాలి!



సీనియర్ యాంకర్ సుమ కనకాల వ్యాఖ్యాతగా ఎంత బిజీగా ఉంటారో చెప్పాల్సిన పనిలేదు. ఆ రంగంలో సుమ రెండున్నర దశాబ్దాల సుదీర్ఘ ప్రస్థానం... వేడుక ఏదైనా వేదికపై ఎవరు ఉన్నా ఆ కార్యక్రమాన్ని రంజింపజేయడం సక్సెస్ చేయడం తనకే చెల్లింది. తప్పు జారినా మాట తడబడినా కవర్ చేయడంలోనూ సుమ బహునేర్పరి. ఆ టెక్నిక్ వేరొకరికి తెలియనే తెలీదు. అందుకే నేటికీ అవార్డు వేడుకలు సహా అగ్ర హీరోల సినిమాలకు సుమ మాత్రమే యాంకరింగ్ చేయాలి అన్నంతగా పరిశ్రమని శాసిస్తోంది. ఇక బుల్లి తెరపైనా సుమది అందవేసిన చేయి. బుల్లి తెర యాంకర్లంతా అక్కా అంటూ సుమను బుట్టలో వేసుకుంటారు. స్టేజ్ పై సుమతో మాట్లాడాలంటే ఒణికిపోవాలి అన్నంతగా అందర్నీ కంట్రోల్ చేస్తుంది. నవతరం యాంకర్లకు సుమ ఒక మార్గదర్శిగా ఆదర్శంగా నిలుస్తున్నారు.యాంకరింగ్ అంటే ఒకరిపై ఒకరు పంచులు వేసుకోవడం దగ్గర నుంచి హుందాగా డీల్ చేయడం వరకూ సుమ ఆల్వేస్ ఎవ్వెర్ గ్రీన్. సుమతో మాట్లాడాలంటే ముందే ప్రిపేర్ అయి రావాలని చెప్పిన స్టార్ హీరోలు ఉన్నారంటే అతిశయోక్తి కాదు. ఓ సందర్భంలో సాక్షాత్తు మెగాస్టార్ చిరంజీవే ఆ మాట అన్నారంటే? సుమ ఎంత మాటకారో చెప్పాల్సిన పనిలేదు. తాజాగా ఇదే విషయాన్ని మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ ఇచట వాహనములు నిలుపరాదు ప్రీ రిలీజ్ ఈవెంట్ లో గుర్తు చేసారు. సుమ యాంకర్ అని తెలిస్తే చిరంజీవిగారు స్టేజ్ ఎక్కే ముందు ప్రిపేర్ అయి వస్తారు. ఆమెను డీల్ చేయడం చిరంజీవి గారి వల్లే కాలేదు. ఆమె కోసం అక్కినేని నాగేశ్వరరావు గారు మాత్రమే హ్యాండీల్ చేయగలరు.ఆమెలో అంత మంచి మాటకారి ఉన్నారు. పబ్లిక్ వేదికలపై మాట్లాడటం అంత సులభం కాదు. వేల మంది జనాల ముందు మాట్లాడాలంటే గట్స్ ఉండాలి. అందులోనూ జనాల్ని ఎంటర్ టైన్ చేస్తూ మాట్లాడటం అంటే కత్తి మీద సాము. సుమగారు మాత్రమే అలా హ్యాండిల్ చేయగలరు. చాలా రోజుల తర్వాత మళ్లీ ఇలాంటి వేదికను పంచుకోవడం సంతోషంగా ఉంది. కరోనా మొదలైన తర్వాత ప్రీ రిలీజ్ ఈవెంట్ కు రావడం ఇదే తొలిసారి అని త్రివిక్రమ్ తెలిపారు.

## కీర్తి బ్రాండింగ్ ఇమేజ్ పెరుగుతోందిగా..



మహానటి చిత్రంతో నటిగా తన స్థాయిని ఆవిష్కరించిన కీర్తి సురేష్ ఆ తర్వాత వరుసగా కమర్షియల్ చిత్రాల్లో నటించినా అవేవీ సక్సెస్ కాలేదు. ప్రస్తుతం ఈ బ్యూటీ సర్కార్ వారి పాట చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. మహేష్ సరసన తొలి ఆఫర్ అందుకుంది. ఇప్పటికే పవన్ సరసన అజ్ఞాతవాసి లాంటి ఫ్లాప్ చిత్రంలో నటించిన కీర్తి ఇంతకాలానికి మళ్లీ పాథ్ బ్రేకింగ్ స్టార్ సరసన ఆఫర్ అందుకుని బ్లాక్ బస్టర్ కోసం వేచి చూస్తోంది.ఇక ఇదే ఉత్సాహంలో ఈ అమ్మడి ఖాతాలో వరుసగా బ్రాండ్లు పడుతున్నాయి. తాజాగా భూమిత్ర పేరుతో తన సొంత స్కిన్ కేర్ బ్రాండ్ ని లాంచ్ చేసింది కీర్తి. తన విదేశీ భాగస్వాములతో కలిసి కీర్తి ఇలా ఎంటర్ ప్రెన్యూర్ గా మారుతోంది. నిజానికి కీర్తి ఇంతకుముందే అమెరికాలో తన కజిన్స్ బంధువుల భాగస్వామ్యంతో బిజినెస్ లో ప్రవేశించానని వెల్లడించింది. ఇప్పుడు దీపం ఉ ండగానే అన్న చందంగా కీర్తి స్కిన్ కేర్ ఉత్పత్తుల బ్రాండ్ ని ప్రారంభించింది. ఆ మేరకు భీష్మా టాక్స్ ఇన్ స్టా ఈ వివరాల్ని వెల్లడించింది.ఇప్పటికే సన్నీలియోన్ స్కిన్ కేర్ ఉత్పత్తులు సౌందర్య సాధనాల ఉత్పత్తుల వ్యాపారంలో దూసుకుపోతోంది. అలాగే కత్రిన కె పేరుతో సౌందర్య ఉత్పత్తుల వ్యాపారాల్ని నిర్వహిస్తోంది. టాలీవుడ్ లో సమంత స్కూల్స్ కాస్ట్యూమ్స్ బిజినెస్ లు సహా రకరకాల వ్యాపారాలతో బిజీ అయిపోయింది. రకుల్ ప్రీత్ జిమ్ ల నిర్వహణ వ్యాపారంతో ఆర్జిస్తోంది. ఉపాసన సహా పలువురు పాపులర్ సెలబ్రిటీలు ఎంటర్ ప్రెన్యూర్ లుగా వెలుగుతున్నారు. ఇప్పుడు అదే బాటలో కీర్తి సురేష్ కూడా ఆదాయ మార్గాల్ని అన్వేషిస్తోంది. కీర్తి వెటరన్ నటి మేనక కుమార్తె అన్న సంగతి తెలిసిందే.

భోళా శంకరునికి చెల్లెమ్మగా కీర్తి అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ రోజు భోళాశంకర్ టైటిల్ ని ప్రకటించడమే గాక.. చిరు–కీర్తి మధ్య అనుబంధాన్ని గుర్తు చేసేలా ఓ పోస్టర్ ని మెహర్ రమేష్ టీమ్ ఆవిష్కరించారు. చెల్లెమ్మలందరి గుండెల్ని తాకేలా అద్భుతమైన ఫోటోగ్రాఫ్ తో భోళాశంకర్ టీమ్ మెస్మరైజ్ చేసింది. వేదాళం రీమేక్ భోళా శంకర్ లో చిరంజీవి సోదరిగా కీర్తి సురేష్ ఫైనల్ అయ్యిందని అధికారికంగా ప్రకటించారు.చెల్లెమ్మ కీర్తి అన్నయ్య చిరంజీవి చేతికి రాఖీ కడుతూ చిరునవ్వులు చిందిస్తుంటే ఎంతో ఆప్యాయంగా ఆనందంగా చిరు ఆ చెల్లెమ్మను ప్రేమగా ధీవించిన తీరు ఎంతో ముచ్చటగొలిపింది. చెల్లెల్లందరి రక్షాబంధం.. అభిమానులందరి ఆత్మబంధం.. మనందరి అన్నయ్య జన్మదినం .. హ్యాపీ బర్త్ డే అన్నయ్యా!! అంటూ మోషన్ టీజర్ తో కీర్తి సురేష్ అందమైన స్వరం ఆకట్టుకుంది. మోషన్ పోస్టర్ రాఖీ మెగా స్పెషల్ గా ఆకట్టుకుంది. ఏకే ఎంటర్ టైన్ మెంట్స్ పతాకంపై అనీల్ సుంకర– రామబ్రహ్మం సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

## సౌత్ ఆడియన్స్ కు 'ఫ్యామిలీ మ్యాన్' గుడ్ న్యూస్

అమెజాన్ లో స్ట్రీమింగ్ అవుతున్న ది ఫ్యామిలీ మ్యాన్ సీజన్ 2 కోసం సౌత్ ప్రేక్షకులు చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. హిందీలో మాత్రమే స్ట్రీమింగ్ అవుతున్న ఈ వెబ్ సిరీస్ సీజన్ 2 కు సంబంధించిన తమిళ మరియు తెలుగు ఆడియో కోసం ఇన్నాళ్లుగా వెయిట్ చేస్తున్నారు. సమంత నటించడంతో పాటు ఈ వెబ్ సిరీస్ సౌత్ ఇండియన్ కు సంబంధించింది కనుక హిందీతో పాటు తెలుగు మరియు తమిళంలో కూడా ఒకే సారి స్ట్రీమింగ్ చేయాలనుకున్నారు. తమిళం మరియు తెలుగు ఆడియోలను అప్పుడే అందుబాటులో ఉంచాలనుకున్నా కూడా తమిళనాట వివాదం కారణంగా వాయిదా వేస్తూ వచ్చారు. వెబ్ సిరీస్ తమిళులకు వ్యతిరేకంగా ఉందంటూ చాలా వివాదాలు నడిచాయి.ఫ్యామిలీ మ్యాన్ సీజన్ 2 పై వచ్చిన విమర్శలు.. వివాదాల నేపథ్యంలో సౌత్ లో తెలుగు మరియు తమిళ ఆడియోలతో చూడాలనే ఆసక్తి చాలా మంది వ్యక్తం చేశారు. సమంత ది ఫ్యామిలీ మ్యాన్ లో అద్భుతమైన నటనతో ఆకట్టుకుంది. అందుకే ఆమెకు ఉత్తరాదిన మంచి గుర్తింపు వచ్చింది. కనుక సౌత్ ఆడియన్స్ చూడాలని ఆసక్తి చూపించారు. చాలా మంది హిందీ ఆడియోతోనే సబ్ టైటిల్స్ ను ఉపయోగించి ఏదో విధంగా అర్థం చేసుకునేందుకు ప్రయత్నిస్తూ చూశారు. కాని కొందరు మాత్రం నెలల తరబడిగా సౌత్ భాషల ఆడియో కోసం వెయిట్ చేశారు. నెలలు గడుస్తున్న ఈ సమయంలో ఇక సౌత్ లో ది ఫ్యామిలీ మ్యాన్ స్ట్రీమింగ్ ఉండక పోవచ్చు అంటూ అంతా భావించారు. ఆ సమయంలోనే ది ఫ్యామిలీ మ్యాన్ సీజన్ 2 కు సంబంధించిన తెలుగు మరియు తమిళ భాషల్లో ఆడియోలు అందుబాటులోకి వచ్చాయి. గత కొన్ని నెలలుగా అమెజాన్ ఇండియా ట్విట్టర్ హ్యాండిల్ ను ట్యాగ్ చేస్తూ కొన్ని వేల మంది ఎప్పుడు తెలుగు మరియు తమిళం భాషల్లో ది ఫ్యామిలీ మ్యాన్ సీజన్ 2 ఉంటుంది అంటూ ప్రశ్నించారు. ఎట్టకేలకు వారు తెలుగు మరియు తమిళ భాషల్లో ది ఫ్యామిలీ మ్యాన్ సీజన్ 2 ను తీసుకు వచ్చి ప్రేక్షకులకు గుడ్ న్యూస్ చెప్పారు. సౌత్ భాషల్లో స్ట్రీమింగ్ ప్రారంభం అయిన వెంటనే కొన్ని లక్షల వ్యూస్ ది ఫ్యామిలీ మాన్ కు వచ్చినట్లుగా నిపుణులు చెబుతున్నారు.




## బోయపాటి 'కేజీఎఫ్' ఇంట్రెస్టింగ్ విషయం

యాక్షన్ చిత్రాల దర్శకుడు బోయపాటి శ్రీను దర్శకత్వంలో ప్రస్తుతం అఖండ సినిమా రూపొందుతోంది. రెండు పాటలు మినహా షూటింగ్ పూర్తి అయినట్లుగా ఇటీవలే యూనిట్ సభ్యులు అధికారికంగా ప్రకటించారు. ఆ సినిమా షూటింగ్ పూర్తి అయిన తర్వాత బోయపాటి చేయబోతున్న సినిమా ఏంటీ అనే విషయమై మొదటి నుండి ఇంట్రెస్టింగ్ కథనాలు వినిపిస్తున్నాయి. అఖండ సినిమా సక్సెస్ అయితే ఆయన దర్శకత్వంలో నటించేందుకు పలువురు స్టార్స్ సిద్దంగా ఉంటారు. కాని ప్రస్తుతానికి అంతా కూడా బిజీగా ఉన్నారని.. అందుకే కన్నడ స్టార్ యశ్ తో బోయపాటి శ్రీను సినిమాను చేసేందుకు చేసేందుకు గాను సిద్దం అవుతున్నాడు అనే వార్తలు వస్తున్నాయి.అఖండ సినిమా చిత్రీకరణ సమయంలోనే యశ్ తో సినిమా ను బోయపాటి కన్ఫర్మ్ చేసుకున్నాడట. ఈ విషయంలో ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన రానప్పటికి ఇండస్ట్రీ వర్గాల్లో వీరి కాంబో మూవీ గురించిన పుకార్లు షికార్లు చేస్తున్నాయి. పెద్ద ఎత్తున అంచనాలున్న యశ్.. బోయపాటి మూవీ ని తెలుగు మరియు కన్నడంలో ఏక కాలంలో నిర్మిస్తారనే వార్తలు వస్తున్నాయి. ఈమధ్య కాలంలో ఇతర భాషల హీరోలు తెలుగు సినిమాలకు క్యూ కడుతున్నారు. కనుక యశ్ కూడా ఈ సినిమా తో టాలీవుడ్ లో అడుగు పెట్టేందుకు చాలా ఇంట్రెస్ట్ గా ఉన్నాడు. కేజీఎఫ్ వంటి బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ తర్వాత యశ్ పాన్ ఇండియా స్టార్ అయ్యాడు. ఆయన చేయబోతున్న ప్రతి సినిమా కూడా పాన్ ఇండియా రేంజ్ లో విడుదల కాబోతుంది. కనుక బోయపాటి కథ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లుగా తెలుస్తోంది.మీడియా సర్కిల్స్ మరియు ఇండస్ట్రీ వర్గాల వారు మాట్లాడుతున్న మాటలను బట్టి ఈ సినిమా కోసం బోయపాటి తన వద్ద ఉన్న ఒక పాత కథను బయటకు తీసినట్లుగా చెబుతున్నారు. బోయపాటి శ్రీను దర్శకత్వంలో గతంలో రామ్ చరణ్ వినయ విధేయ రామ సినిమా వచ్చింది. ఆ కథతో పాటు మరో రెండు మూడు కథలను కూడా బోయపాటి ఆ సమయంలో చరణ్ కు చెప్పాడట. అందులో నుండి వినయ విధేయ రామ సినిమా కథను చరణ్ ఎంపిక చేసుకున్నాడు. ఆ కథ కాస్త రివర్స్ అయ్యింది. ఆ సమయంలో చరణ్ తిరస్కరణకు గురి అయిన కథల్లో ఒక కథను ఇప్పుడు యశ్ ముందు ఉంచగా ఓకే చెప్పాడని.. ఇద్దరి కాంబోలో సినిమా పట్టాలెక్కబోతుందని.. వచ్చే ఏడాదిలో పాన్ ఇండియా రేంజ్ లో వీరి కాంబో మూవీ వస్తుందని అంటున్నారు. చరణ్ తిరస్కరించిన కథకు మార్పులు చేర్పులు చేర్పులు చేసి యశ్ తో పక్కా కమర్షియల్ మూవీగా బోయపాటి తెరకెక్కించేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడు అనే సమాచారం అందుతోంది. యాక్షన్ చిత్రాల దర్శకుడిగా బ్రాండ్ ఇమేజ్ ను సొంతం చేసుకున్న దర్శకుడు బోయపాటి శ్రీను కేజీఎఫ్ తో పాన్ ఇండియా యాక్షన్ స్టార్ హీరో అంటూ పేరు దక్కించుకున్న యశ్ ల కలయికలో రాబోతున్న సినిమా ఎంత భారీ యాక్షన్ ఎంటర్ టైనర్ గా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం యశ్ కేజీఎఫ్ 2 సినిమా విడుదల కోసం వెయిట్ చేస్తుండగా.. బోయపాటి మాత్రం ఆయన తెరకెక్కించిన అఖండ విడుదల కోసం వెయిట్ చేస్తున్నారు. వీరిద్దరు కలిసి ఈ ఏడాది చివరి వరకు సినిమా ను పట్టాలెక్కిస్తారు అనే కథనాలు మీడియా వర్గాల్లో వినిపిస్తున్నాయి. అసలు విషయం ఏంటీ అనేది బోయపాటి నోరు తెరిస్తే కాని క్లారిటీ వచ్చే అవకాశం లేదు.








Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989